# 100రోజుల పారిశుధ్య కార్యక్రమం

## అలియాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్

**శామీర్‌పేట, జూన్ 28, ప్రభాతవార్త:** తడి,పొడి చైత్త వేరుచేయటంపై ప్రజలకు అలియాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ కె.చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. శనివారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని మజీద్‌పూర్‌లోని ప్రజయ్‌హోమ్స్‌లో కాలనీవాసులకు తడి,పొడి చెత్త వేరు చేసి వేసే విషయంపై కమిషనర్ అవగాహన కల్పించారు. 100రోజుల పారిశుద్య కార్యక్రమంలో భాగంగ మజీద్‌పూర్‌లోని ప్రజయ్‌హోమ్స్ కాలనీలో తడి,పొడి చెత్త వేరు చేసే విషయంపై కమిషనర్ చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. ప్రజలు తడి,పొడి చెత్తను వేరు చేసి ఆటోలో వేయాలని ఆయన సూచించారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలనువిడతలవారీగ పరిష్కరిస్తామని ఆయన హామీఇచ్చారు. మున్సిపాల్టీలోని అన్నిగ్రామాల్లో100రోజుల పారిశుద్య కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. మున్సిపల్‌రెవెన్యూఆఫీసర్‌వేణుగోపాల్, మున్సిపల్ అధికారులు శ్రీనివాస్, ప్రజయ్‌హోమ్స్ కాలనీ సెక్రటరీ లక్ష్మారెడ్డి, కాలనీవాసులు శశిధర్‌రెడ్డి, పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# పివికి ఘన నివాళి

**మేడ్చల్, జూన్ 28. ప్రభాతవార్త :** స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి పీ వీ నర్సింహారావు జయంతి ఉత్సవాలను మేడ్చల్‌లో కాంగ్రెస్ నాయకులు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివేకనంద విగ్రహం ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసినివాళు లర్పించారు. కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్, మార్కెట్ కమిటి డైరెక్టర్ రాజు, మాజీ కౌన్సిలర్లు కౌడే మహేష్,చాప రాజు,దేవ,నాయకులు రవి ముదిరాజ్, బాల్‌రెడ్డి, సత్యనారాయణ, బాలమల్లేష్, శేఖర్‌గౌడ్, ప్రకాష్‌రెడ్డి, మురళీ గౌడ్, రామస్వామి,దుర్గం వెంకటేష్,లింగం,మధూకర్ యాదవ్, బిపిటి రాజు,నాగేశ్వర్‌రావు, శ్రీకాంత్,శ్యామ్,రాకేష్,రంజిత్ ముదిరాజ్, నాగరాజు, సంతోష్ గౌడ్, నరేందర్, అంజనేయులు, రాజశేఖర్‌రెడ్డి, సాయి, టైలర్ రాజు, శ్రీధర్, శ్రీకర్ పాల్గొన్నారు.



మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు చిత్రపటానికినివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

# కేసరి హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## ..మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి



ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి దృశ్యం

### ..నిబంధనల అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 28, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా కీసర మండల కేంద్రంలోని కేసరి హాస్పిటల్‌ను మేడ్చల్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కేసరి హాస్పిటల్స్, క్లినిక్,ల్యాబ్స్,డయాగ్నోస్టిక్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. శనివారం కీసరలోని కేసరి హాస్పిటల్ క్లినిక్స్‌ను ఆమె సందర్శించి తనిఖీలు చేశారు. కేసరి హాస్పిటల్‌లో నిర్వాహణలో అనేక అవతవకలు వెలుగు చూసినట్లు తెలిపారు. ముగ్గురు డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితో నమోదు అయిన ఈ హాస్పిటల్ పేరుతోనే అదే డాక్టర్లు, సిబ్బంది వివరాలను వాడుతూ నాగారం ప్రాంతంలో రెండు క్లినిక్స్, కీసరలో మరో పోలీ క్లినిక్ కూడ నడుపుతున్న గుర్తించటం జరిగిందన్నారు. ఆ హాస్పిటల్‌ను తనిఖీ చేయగా క్లినిక్ ఎస్టాబిలిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం అనేక నిబంధనల ఉల్లంఘనలు బయట పడినట్లు తెలిపారు. దీనిపై షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు, నిబంధనల అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి స్పష్టం చేశారు.

# మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునికి సన్మానం

## ఉమ్మడి మండల మాజీ వైస్‌ఎంపిపి వి.హృదయ్‌కుమార్



**శామీర్‌పేట, జూన్ 28, ప్రభాతవార్త :** శామీర్‌పేట ఉమ్మడి మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గట్టు హరిశంకర్‌గుప్తాను ఉమ్మడి శామీర్‌పేట మండల మాజీ వైస్‌ఎంపిపి వంగరి హృదయ్‌కుమార్ సన్మానించి అభినందించారు. శనివారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌లో నూతన అధ్యక్షులు గట్టు హరిశంకర్‌గుప్త ఏకగ్రీవంగా ఎన్నిక కావటంతో ఆయన సన్మానించి అభినంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మెడికల్ సెల్ జిల్లా కన్వీనర్ మంచినీళ్ల లక్ష్మణ్,బిజెపి సీనియర్ నాయకులు గౌరారం రమేశ్, చీర్ల సంజీవ, మెడబోయిన యాదగిరి తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**శామీర్‌పేట, జూన్ 28, ప్రభాతవార్త**

తూంకుంటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతచెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం శామీర్‌పేట మండలం తూంకుంటలో ఈ సంఘటన జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం అంతాయిపల్లి గ్రామానికి చెందిన మంచాల కుమార్ (39) తూంకుంటలోని కృష్ణ హోటల్ వద్ద రోడ్డు దాటుతుండగా అదే సమయంలో ఓ టిప్పర్ లారీ అతివేగంగా వస్తూ రోడ్డు దాటుతున్న కుమార్‌ను ఢీకొన్నట్లు దీంతో తలకు తీవ్రగాయం అయి కుమార్ అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# గురుకులాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**కొడంగల్ జూన్ 28ప్రభాతవార్త:** గురుకులాలు,సంక్షేమ హస్టళ్ళ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద వహించాలని మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శనివారం కొడంగల్ పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు.నిరంతర ప్రక్రియగా పారిశుద్ద్య నిర్వహణ,వర్షాకాలం పూర్తి అయ్యే వరకకు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.ఈగలు,దోమలు రాకుండా పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం పట్టణంలోని ఎస్టీ వసతి గృహంలో అందుతున్న మెనూ సౌకర్యాలపై మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ శనివారం విద్యార్ధులను అడిగి తెలుసుకున్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ హస్టళ్ళలో వసతి పొందుతున్న పేద విద్యార్ధులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు.వర్షాకాలంలో అంటు వ్యాధులు,విషజ్వరాలనుంచి అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్ధులకు సూచించారు.

# రానున్న రోజుల్లో పది లక్షలఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాలి

## రైతులకు సబ్సిడిపైన డ్రిప్ మంజూరు
## చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మచ్చలేని మనిషి
## -రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



అయిల్ పామ్ మొక్కలను నాటుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, జూన్ 28, ప్రభాతవార్త:** తెలంగాణలో రానున్న మూడు సంవత్సరాల్లో 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్‌సాగు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం చేవెళ్ల మండలలం దేవునిఎర్రవల్లి గ్రామంలో పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్య నారాయణరెడ్డి పోలంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ చేశారు. పోల్యూషన్ బోర్డుమెంబర్ చింపుల సత్య నారాయణరెడ్డి పోలంలో చేవెళ్ల ఏమ్మెల్యే కాలేయాదయ్యతో కలిసి మొక్కలు నాటిసాగుతీరును తెలుసు కున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులకు 90 శాతం సబ్సిడిపై డ్రిప్‌ను మంజూరు చేస్తామన్నారు.రైతులు నాటిన మొక్కలనుదగ్గర ఉండి మొక్క సంరక్షణతోపాటు మార్కెటింగ్ చేపించే భాద్యత కంపీనీలదే అన్నారు. తెలంగాణలో అయిల్ పామ్ సాగు పెరుతుందని, హైదరాబాద్ నగరానికి చెరువలో ఉన్నరంగారెడ్డి జిల్లాలోరైతులకు మంచి అవకాశాలు న్నాయన్నారు.రైతులుకూరగాయలు పండించిన వారికి గిట్టు బాటు ధర రాక రైతులునష్టపోతున్నారని, ఆయిల్ పామ్ సాగుచేస్తే ఎలాంటి నష్టం ఉండద న్నారు. ఆయిల్‌పామ్ వలన రూతులకు అనేకరకాల లాభాలు చేకురు తాయన్నారు. ౦తులు వైవిద్య మైనటువంటి ఆయిల్ ఫామ్ పంటలను ఎక్కువ సంఖ్యలో వేయాలన్నారు.

ఈకార్యక్రమంలో చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య,పోల్యూషన్‌బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు పాండు, జెఎల్‌ఆర్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి,మాజీ జడ్‌పిటిసి కాలే శ్రీకాంత్,మాజీ ఎంపిపిటిలు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి,గుండాలరాములు, సున్నపువసంతం,మాజీసర్పంచ్‌జనార్ధన్‌రెడ్డి, ముదసూదన్ గుప్తా, జాంగీర్,వెంకటేశంగుప్తా,శంకర్, మోహన్‌రెడ్డి,పడాల ప్రభాకర్,గోపాల్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకుడు మర్పల్లి క్రిష్టారెడ్డి,ఆగిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పడాల రాములు,నరేందర్,మార్కెట్ కమిటి డైరెక్టర్ మల్లేష్‌యాదవ్,మదుసూదన్‌రెడ్డి,జనార్దన్ పాల్గోన్నారు.



దేవునిఎర్రవల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# కొడంగల్‌లో గంజాయి పట్టివేత ఇరువురు అరెస్టు

**కొడంగల్ జూన్ 28ప్రభాతవార్త:** గంజాయిని విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఇరువురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు.సంఘటనకు సంభందించి సీఐ శ్రీధర్‌రెడ్డి,ఎస్సై జీవీ.సత్యనారాయణ కథనం మేరకు..శుక్రవారం మధ్యాహ్నం కొడంగల్ పట్టణంలో తాండూర్‌కు సంభందించిన వ్యక్తులు ఇద్దరు వారి బుల్లెట్ బండి పైన ముందు నడుపుతూ శ్రీనివాస్‌రెడ్డి వెనుక కూర్చున్న నిఖిల్ ఇద్దరు సుమారు 500 గ్రాముల గంజాఇని బీదర్‌లోని ఇరానీ గల్లీలో గంజాయి కొని వాటిని కొడంగల్‌లో అమ్మడానికి వారి యొక్క బండి ట్యాంకు కవర్లో పెట్టుకొని వస్తుండగా నమ్మదగిని సమాచారం మేరకు కొడంగల్ ఎస్సై వారి సిబ్బందితో తాండూర్ రోడ్డులో గలశివశక్తి ధర్మకాంటా దగ్గర వాహనాన్ని తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు గంజాయితో పట్టుబడడం జరిగిందని సీఐ తెలిపారు. నిందితులను కొడంగల్ సర్కిల్ ఇన్సెపెక్టర్ శ్రీధర్‌రెడ్డి అద్వర్యంలో దర్యాప్తు చేసి కేసు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు

**.శాంతిభద్రతల పరిరక్షణ కొరకే ఫ్లాగ్‌మార్చ్:** కొడంగల్ పట్టణంతో పాటు మండల పరిధిలోని హస్నాబాద్‌లో కొడంగల్ పోలీసులు,కేంద్ర సాయుధ బలగాలు కలసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.ప్రజలకు మేము ఉన్నామనే భరోసా కల్పించేందుకే,శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా శనివారం జిల్లా పోలీసులు,కేంద్ర బలగాలచే కొడంగల్ పోలీస్‌స్టేషన్ నుంచి ప్రంరభమై పట్టణ ప్రధాన రహదారి మీదుగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.అనంతరం మండల పరిధిలోని హస్నాబాద్‌లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతారవణంలో ఉండాలని ఏదైనా సమస్యలు వస్తే పోలీసులను ఆశ్రయించాలని అన్నారు.తప్పు చెయ్యనప్పుడు ఎవరికి తలవచంచే అవసరం లేదన్నారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలుతప్పవన్నారు. కొడంగల్ ఎస్సై జీవీ. సత్యనారాయణ, పోలీసుసిబ్బంది,కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**మేడ్చల్, జూన్ 28. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీకి నూతనంగా పదవీ భాద్యతలు చేపట్టిన కమిషనర్ చంద్రప్రకాష్‌రెడ్డిని శనివారం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్, మార్కెట్ కమిటి డైరెక్టర్ రాజు, మాజీ కౌన్సిలర్లు కౌడే మహేష్, చాప రాజు, దేవ, నాయకులు రవి ముదిరాజ్, బాల్‌రెడ్డి, సత్యనారాయణ, బాలమల్లేష్, శేఖర్ గౌడ్, ప్రకాష్‌రెడ్డి, మురళీ గౌడ్, రామస్వామి, దుర్గం వెంకటేష్, లింగం, మధూకర్ యాదవ్, బిపిటి రాజు, నాగేశ్వర్‌రావు,శ్రీకాంత్,శ్యామ్,రాకేష్, రంజిత్ ముదిరాజ్, నాగరాజు, సంతోష్ గౌడ్, నరేందర్, అంజనేయులు, రాజశేఖర్‌రెడ్డి, సాయి, టైలర్ రాజు శ్రీధర్,శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల ఎంపిక



**వికారాబాద్,జూన్28, ప్రభాతవార్త :** షెడ్యూల్ కులాల,గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలేబుల్ స్కూల్ ఎంపిక నిర్వహించడం జరిగిందని జిల్లాఅదనపు కలెక్టర్ ఎం.సుధీర్‌తెలిపారు.శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలోషెడ్యూల్ కులాల, గిరిజన అభివృద్ధి శాఖలో 1వ,5వ తరగతివిద్యార్థినీ,విద్యార్థులకు డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, గిరిజన అభివృద్ధి శాఖలో 3,5,8వ తరగతులకు 22 సీట్ల గా ను దరఖాస్తు చేసుకున్న 22 మందిని తల్లిదండ్రుల సమక్షంలో ఎంపిక చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.1 వ తరగతిలో 88 ఖాళీలకు గా ను 139 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. షెడ్యూల్ కులాలకు సంబంధించి గ్రూప్‌ల వారిగా సీట్ల కేటాయింపు జరిగిందని ఆయన తెలిపారు. గ్రూప్-1లో 6 సీట్ల గా ను 2,గ్రూప్-2 కు 53 సీట్లకు గా ను 87 మంది దరఖాస్తు చేశారని, గ్రూప్-3 కి 29 సెట్ల గా ను 50 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. 1వ తరగతిలో 88సీట్లకు గా ను84 మంది విద్యార్థులు ఎంపిక చేయడం జరిగిందని, 5వ తరగతిలో 91 సీట్లకు గా ను 17 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా వీరిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. డ్రాలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు జూలై 3వ తేదీన ఎంపిక పత్రాల ం అందజేయడం జరుగుతుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి, సహాయ సంక్షేమాధికారులు శుక్రవర్ధన్ రెడ్డి, వీరానందము తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్కాపూర్ మార్కెట్‌ను
# ఆప్ప జంక్షన్ అజీజ్‌నగర్‌కు తరలించాలి

## -రైతుల సంక్షేమం కొసమే కాంగ్రేస్ ప్రభుత్వం
## -చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి

**చేవెళ్ల, జూన్ 28, ప్రభాతవార్త:** నగరంలోని గుడిమల్కాపూర్ మార్కెట్‌ను అప్పజంక్షన్ వద్ద గల అజీజ్‌నగర్‌కు తరలించాలని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య కోరారు.శనివారం చేవెళ్ల మండలలం దేవునిఎర్రవల్లి గ్రామంలోపోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి పోలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ పామ్ మెగాప్లాంటేషన్ చేశారు.ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య గుడిమల్కాపూర్ మార్కెట్‌ను నగరం నుండి అప్ప జంక్షన్ వరకుతరలించడంమూలంగా చేవెళ్ళ నియోజకవర్గంతోపాటు వికారాబాద్, పరిగి, తాండూరురైతులకు ఎంతో మెలు జరుగుతుంద న్నారు. రంగారెడ్డిజిల్లాలోని రైతులు ఎక్కువగా వ్యవసాయంపైన అదారపడి జీవనం సాగిస్తున్నారని,వారికి ప్రభుత్వం డ్రిప్‌లను సబ్సిడిపైన అందించాలన్నారు.నగరంలో మార్కెట్‌ఉండటంతో ట్రాఫిక్‌కు కష్టాలతో పాటురవాణ సౌకర్యంకూడ సక్రమంగా ఉండటంలేదన్నారు. గుడి మల్కాపూర్ మార్కెట్‌లో దళారుల బేడద తీవ్రంగాఉందన్నారు. రైతుల సౌకర్యర్ధంమార్కెట్‌నుతరలిస్తేఎంతోమెలుజరుగుతుందన్నారు. పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు పాండు, జెఎల్‌ఆర్, చేవెళ్ల వ్యవసాయమార్కెట్‌కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్,వైస్ చైర్మన్ రాములు, చేవెళ్లసహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి కాలే శ్రీకాంత్,మాజీ ఎంపిసిటిలు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, గుండాలరాములు, సున్నపు వసంతం, మాజీసర్పంచ జనార్దన్‌రెడ్డి,ముదసూదన్‌గుప్తా, జాంగీర్, వెంకటేశంగుప్తా,శంకర్, మోహన్‌రెడ్డి,పడాల ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకుడు మర్పల్లి క్రిష్టారెడ్డి, ఆగిరెడ్డి,శ్రీనివాస్‌గౌడ్,పడాల రాములు, నరేందర్, మార్కెట్‌క మిటిడైరెక్టర్ మల్లేష్ యాదవ్, మదుసూదన్‌రెండ్డి, జనార్దన్ పాల్గోన్నారు.

# ఉర్దూమీడియం పాఠశాల సందర్శన

**ఘట్‌కేసర్,జూన్28,ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలోనిఉర్దూ మీడియం పాఠశాలను శనివారం మున్సిపల్‌మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సందర్శించారు.

పాఠశాలలోసమస్యలనుటీచర్,విద్యార్థులనుఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సర్కార్ బడుల్లో అన్ని వసతులు కల్పిస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ముస్లీం పిల్లలు ఉర్దూ మీడియం పాఠశాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్న విద్యా సేవలను వినియోగించుకొని ఉత్తములుగా ఎదగాలని ఆమెసూచించారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, నాయకులు ఫారూఖ్, షాశబేగం, అబ్దుల్‌ఖయ్యూమ్,ం ఫియుద్దిన్,శానవాజ్ పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

## -ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి జూన్ 28 ప్రభాతవార్త :** పరిగి పట్టణంలో పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో శనివారం రోజు నిర్వహించిన సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ రెడ్డి , కోఅబ్జర్వర్ రామ్ శేటి నరేందర్ తో కలిసి పరిగి ఎమ్మెల్యే , డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామని , నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ అధ్యక్షులుగా పనిచేసేందుకు నాయకుల నుంచి దరఖాస్తులను స్వీకరించామన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాల పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు.పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పంచాయితి ఎన్నికలలో సముచిత స్థానం కల్పించి వారి గెలుపునకు కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు..వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరినీ కలుపుకొని పోవాలని సూచించారు. పరిగి మండలం సయ్యద్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేగల యాదయ్య, భూమని కుమార్, బ్యాగరి రామచంద్రయ్య, చౌదూరి కృష్ణయ్య, సుంకరి వెంకటయ్య, వి శ్రీనివాస్, మాలి గారి జంగయ్య, చాకలి రాములు, చాకలి సురేందర్,వారితో వీరితోపాటు 20మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు,పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్‌కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్,అనెం ఆంజనేయులు, రాజ పుల్లారెడ్డి, తౌరియానాయక్, అయూబ్, ఆనంద్, నాగవర్ధన్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మూడుచింతలపల్లిలో వ్యక్తి ఆత్మహత్య

**శామీర్‌పేట,జూన్28, ప్రభాతవార్త:** మూడుచింతపల్లిలో పాన్‌షాపు నడుపుతున్న వ్యక్తి ఆయన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నసంఘటనశనివారం చోటు చేసుకుంది. అప్పర్ అలం (36) ఆత్మహత్య అనుమానస్పది స్థితిలో ఉన్నట్లు భావిస్తున్నట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులకథనం ప్రకారం మూడుచింతలపల్లిలోఅద్దెఇంట్లో ఉంటూ గ్రామంలోఅప్పర్ ఆలం పాన్‌షాపు నడుపుతున్నట్లు తెలిపారు. అయితే ఆయన భార్య సైదా ఆరవ డెలివరీ కోసం పశ్చిమబెంగాల్ వెళ్లిన నేపథ్యంలో అప్పర్ ఫోన్ ఎత్తుకపోవటంతో ఇంటి యజమాని సహాయంతో గది తలుపు పగల గొట్టి చూడగా అతను ఆకుపచ్చ చీరతో స్లాబ్‌కు ఉరివేసుకుని ఉండి మృతిచెంది వేలాడుతున్నట్లు కనిపించినట్లు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీసులు స్థానికుల సహాయంతో మృతదేహాన్ని కిందకు దింపినట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ మార్చురికి తరలించినట్లు తెలిపారు. కుటుంబ ఆర్థిక సమస్యలు కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లుగా అనుమానిస్తున్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఎస్ఐ మైపాల్‌రెడ్డికి ఘనంగా వీడ్కోలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 28, ప్రభాతవార్త :** జిల్లాలోని తాండూర్ పోలీస్ స్టేషన్ నందు సుదీర్ఘకాలంగా ఎస్ఐగా విశేష సేవలందించి, పదవీ విరమణ పొందుతున్న మైపాల్ రెడ్డి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ముఖ్యతిథిగా హాజరై మైపాల్ రెడ్డిని సన్మానించారు.మైపాల్ రెడ్డి పోలీస్ శాఖలో తన ప్రస్థానాన్ని ఒక కానిస్టేబుల్‌గా ప్రారంభించి, అంచెలంచెలుగా హెడ్ కానిస్టేబుల్‌గా, ఏ.ఎస్.ఐ.గా, ఆపై ఎస్ఐగా పదోన్నతులు పొందారని అన్నారు. మొత్తం 41 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు అంకితభావంతో సేవలు అందించారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, మాట్లాడుతూ, మైపాల్ రెడ్డి సుదీర్ఘ సేవల ం, అంకితభావాన్ని, క్రమశిక్షణ ను ఎంతగానో కొనియాడారు. 41 ఏళ్లకు పైగా ఎలాంటి రిమార్క్ లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించడం నిజంగా ప్రశంసనీయమని అన్నారుు. పదవీ విరమణ తర్వాత ఆయన తన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం మైపాల్ రెడ్డి ని జిల్లా ఎస్పీ శాలువాతో సత్కరించి, జ్ఞాపిక ను అందజేశారు.



## నిమ్స్ కిడ్నీ వైద్యులకు సన్మానం..

పంజగుట్ట, జూన్ 28 (ప్రభాతవార్త):
నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ చేసుకున్నటువంటి 900 మంది కిడ్నీరోగులు శనివారం నిమ్స్ వైద్యులను ఘనంగా సన్మానించారు. 2016 రూపాయలు నెలవారీ పెన్షన్ పొందడంలో కీలకపాత్ర పోషించిన నిమ్స్ నెఫ్రాలజీ విభాగం ప్రొఫెసర్ భూషణ్‌రాజు, ప్రొఫెసర్ గంగాధర్,ప్రొఫెసర్ స్వర్ణలత, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్య గౌడ్‌లను నిమ్స్ కిడ్నీ పేషెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ పెన్షన్ మంజూరుకోసం ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి కిడ్నీ రోగులకు బస్ పాస్‌లు,పెన్షన్ ఏర్పాటుకు ,కొనసాగుతున్న చికిత్సకు సంబంధించిన ఆర్థిక సహకారాన్ని అందించడంలో కీలకపాత్ర పోషించిన నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్పకు, నిమ్స్ వైద్యులకు అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గాజులరామారం ఏసిపిగా సుమిత్ర

కుత్బుల్లాపూర్, జూన్ 28 ప్రభాతవార్త
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గాజులరామారం సర్కిల్(26) అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా సుమిత్ర నియమితులయ్యారు. గత సంవత్సరకాలంలో ఇంచార్జిలతో సతమతమయిన టౌన్ ప్లానింగ్ విభాగానికి ఎట్టకేలకు పూర్తిస్థాయి అధికారిగా సుమిత్ర నియమకం కావడంపై పారిపాలనా యంత్రాంగం గాడిలోపడినట్లుగా వుంది. రాజకీయ వత్తిళ్లకు నిలయంగా మారిన గాజులరామారం సర్కిల్‌పరిధిలో గతకొంతకాలంగా అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారిఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు ఒక సవాల్‌గా మారింది. ఈమేరకు ఆమె శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు.

## పివి దేశానికి చేసిన సేవలు మరువలేనివి

**సైఫాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు దేశానికి చేసిన సేవలు మరువలేనివని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంరకట రాజేశ్వర్‌రావు కొనియాడారు. దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి గట్టెక్కించిన మహామేధావి, భారతదేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి పివి అని ప్రశంసించారు. శనివారం పి.వి.నరసింహారావు 104వ జయంతిని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో పి.వి. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. పలు భాషాల కోవిదుడైన పి.వి. ఆయన చేపట్టిన అన్ని పదవులకు వన్నె తీసుకువచ్చారని కొనియాడారు. పి.వి.ని ఆదర్శంగా తీసుకుని నేటి రాజకీయ నాయకులు దేశం కోసం పాలన కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జానికి, యాదయ్య, రామనర్సింహ్మయ్య, అజాద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకుంటేనే సమాజంలో గుర్తింపు


సొంత ఊరులో ఉన్న పాఠశాల బాలబాలికలు నోట్‌బుక్‌లను అందచేసిన ఏసిపి అంజయ్య

బేగంబజార్, జూన్ 28ప్రభాతవార్త:
చిన్నతనం నుండి పేదరికంలో ఉండి ఉన్నత విద్యను అభ్యసించి తాను చదవిన కళాశాలలో లెక్చరర్‌గా కొనసాగి తర్వాత పోలీసు విభాగంలో చేరి డిఎస్‌పి స్థాయిలో విధులనునిర్వహిస్తున్నాంటే కేవలం చదువు మాత్రమేనని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సి. అంజయ్య అన్నారు.తన సొంత గ్రామమైన కౌకుంట్లలోని ప్రాథమిక పాఠశాలలో బాలబాలికలకు ఉచితంగా నోట్‌బుక్‌లు, పెన్సిల్ అందచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గుర్తింపు పొందాలంటే విద్య ఎంతో అవరసమన్నారు.తాను పుట్టి పెరిగిన గ్రామంలో చదువుకునే విద్యార్ధులకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశ్యంతో శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. విద్య ఉంటే అన్ని సాధించగలమన్నారు.ఉన్నత చదువులను అభ్యసించి కన్న తల్లిదండ్రులు,విద్య,భోదనలు చెప్పిన గురువులను గౌరవించాలన్నారు.సెల్‌ఫోన్లు కొంచం దూరం ఉండాలన్నారు.

## తిరుమలలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన


కూచిపూడి నృత్యం చేస్తున్న కళాకారులు

కెపిహెచ్బి కాలనీ, జూన్ 28, ప్రభాతవార్త
తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో హైదరాబాద్ చిన్నారుల కూచిపూడి నృత్యం పలువురుని ఆకట్టుకుంది. తిరుపతిలోని హిందూ ధర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ ఆస్థాన మండపంలో చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ నృత్య ప్రదర్శనలో నగరంలోని హైదర్‌నగర్ రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో చిన్నారులు నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి, భావనలతో పాటు పలువురు చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరింపజేసింది. ఈ సందర్భంగా రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన మాట్లాడుతూ రుహని కూచిపూడి అకాడమీలో కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకున్న చిన్నారులు తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో అకాడమీ చిన్నారులు అద్భుతమైన ప్రదర్శన చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు. ఈ ప్రదర్శనలో చిన్నారుల తల్లిదండ్రులు, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కరించాలంటూ ధర్నా

యూసుఫ్‌గూడ, జూన్ 28, ప్రభాతవార్త :
బోరబండ ఎస్ఆర్ఆర్‌పురం సైట్ 2 కాలనీలో వాటర్‌వర్క్స్ కార్యాలయం వద్ద బీజేపి నాయకులు ధర్నా నిర్ణయించి అధికారులను కలిసి వినతీ పత్రం సమర్పించడం జరిగింది. రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌పిఆర్‌హిల్స్ బోరబండ ప్రాంతాలలో నెలకొన్న తాగునీటి సరఫరాలో లోపాలు, డ్రైనేజి సమస్యలు, రోడ్డు పునరుద్ధరణ సమస్యలపై పెద్ద ఎత్తున బీజేపి నాయకులు ధర్నా నిర్ణయించారు. బోరబండ డివిజన్ బీజేపి అధ్యక్షులు కొత్త వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బీజేపి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ డిజియమ్,ఎస్‌పిఆర్‌హిల్స్ సెక్షన్ మానేజర్‌లను కలిసి సమస్యలపై వినతీపత్రం సమర్పించారు. అందుకు డిజియమ్ వెంటనే స్పందించి తొందరలోనే తమ దృష్టికి వచ్చిన సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కిలారి మనోహర్, ప్రేమ్ కుమార్, అట్లూరి రామకృష్ణ, సత్యనారాయణ, కృష్ణమోహన్, కాట్‌రాజ్ రాజ్‌కుమార్, లక్ష్మణ్, దర్శణం నాగేశ్వరరావు, షర్మిల జాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి : ఆనంద్‌కుమార్‌గౌడ్

గోషామహల్, జూన్ 28ప్రభాతవార్త:
గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని బోనాల పండుగ సందర్భంగా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ మునుకుంట్ల ఆనంద్‌కుమార్‌గౌడ్ హైదరాబాద్ సౌత్ సర్కిల్ ఆపరేషన్ సూపరిండెంటెంట్ ఇంజనీర్ కలిసి విన్నవించారు.శనివారం నాంపల్లిలోని వసంత్ విహార్ కార్యాలయంలో ఆపరేషన్ హైదరాబాద్ సౌత్‌సర్కిల్ సూపరిండెంటెంట్ ఇంజనీర్ సోమిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ నేపథ్యంలో కంచలేకుండా ప్రమాదకరంగా మారిన్న ట్రాన్స్ ఫార్మర్‌లు,ఒకవైపు వంగిపోయి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంబాలు,యమపాషాల్లా కిందకువేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేయాలని సంబంధిత విద్యుత్ అధికారులను కలిసి విన్నవించన్నప్పటికి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.జాంబాగ్ డివిజన్ ఓంనగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారినా కాంట్రాక్టర్ కంచె నిర్మించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.సంబంధిత కాంట్రాక్టర్ నజీర్‌కు ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వెంటనే జాంబాగ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలన్నింటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సిఫారస్సు చేశారు.సమస్యలు విన్న వించగానే స్పందించిన సూపరిండెంటెంట్ ఇంజనీర్ సోమిరెడ్డికి గోషామహల్ నియోజకవర్గం ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.


ట్రాన్స్‌కో సూపరిండెంటెంట్ ఇంజనీర్ కలిసి విన్నవిస్తున్న దృశ్యం

## బాలానగర్ ప్రాంత పేద ప్రజల పట్ల ఎమ్మెల్యే చిన్నచూపు...

కెపిహెచ్బి కాలనీ, జూన్ 28, ప్రభాతవార్త
బాలానగర్ ప్రాంత పేద ప్రజల పట్ల కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చిన్న చూపు చూస్తూ ఏమాత్రం పట్టించుకోకుండా తాను నివసించే కూకట్పల్లి ప్రాంతం వైపు అధికంగా శ్రద్ధ చూపిస్తున్నాడని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని గత సంవత్సరం నుండి నిధులు వేచించి 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కాకుండా, స్థలం స్వాధీనం చేసుకోవాలని ఎమ్మెల్యే చేసిన కృషి, బాలానగర్‌లో 100 పడకల ఆసుపత్రి కట్టిస్తా అని చెప్పిన మాటపై ఎందుకు అంతగా శ్రద్ధ చూపించలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా బాలానగర్‌లోని 47 ఎకరాల ప్రభుత్వ లీజు భూముల్లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టిస్తానని అనేక ఎన్నికల బహిరంగ సభల్లో చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. బాలానగర్ ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన ఆసుపత్రిపై ప్రత్యేకమైన కృషి ఎందుకు చేయలేదని, సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నాడు. తాను చెప్పేది అబద్ధం అయితే, బాలానగర్ లోని 47 ఎకరాల ప్రభుత్వ లీజు భూముల్లో 100 పడకల ప్రభుత్వం ఆసుపత్రి నిర్మిస్తా అని అనలేదని ఎమ్మెల్యే తన సొంత నిధులతో నిర్మించిన సీతారాముల వారి దేవాలయంపై ఒట్టు వేసి చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆడుతున్న డ్రామాలను దయచేసి గమనించాలని కోరారు. బాలానగర్‌లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించినట్లయితే స్థానిక పారిశ్రామిక ప్రాంతంలో పనిచేసే వేలాది మంది కార్మిక కుటుంబాలు వైద్యంకు నోచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బాలానగర్ ప్రాంత పేద ప్రజలకు వైద్యం అక్కర లేదని కూకట్పల్లిలో ప్రభుత్వ ఆసుపత్రిని కట్టించడం ఎంత విడ్డూరంగా ఉందో బాలానగర్ ప్రాంత ప్రజలు దయచేసి గమనించాలని అన్నారు. కూకట్పల్లికి అంత శ్రద్ధ వహించినప్పుడు, బాలానగర్‌కు ఎందుకు అంత శ్రద్ధ తీసుకోలేదు, అంటే ఎమ్మెల్యేకు బాలానగర్ ప్రాంత ప్రజలు కూడా ఓట్లు వేసి గెలిపించలేదా అని యుగంధర్ రెడ్డి ప్రశ్నించారు.

## శ్రీఉజ్జయినీ మహాకాళీ బోనాలకు అన్ని ఏర్పాట్లు

-ఈవో గుత్తా మనోహర్ రెడ్డి

బేగంపేట జూన్ 28,ప్రభాతవార్త
సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆషాడ బోనాల జాతర 2025 బోనాల జాతరకు అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తి కావొచ్చినట్లు ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్‌రెడ్డి తెలియజేసారు.శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఈవో ఆషాడ బోనాల జాతర ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా ఈ వో మాట్లాడుతూ దేవాలయానికి ఇప్పటికి 80శాతం రంగుల పనులు పూర్తయ్యాయన్నారు.విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంత్రి ఆదేశం మేరకు తనిఖీలు నిర్వహించిన మరమ్మతులు పూర్తి చేసామన్నారు.ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖలు ఆదివారం ప్రారంభం కానున్న ఘటోత్స వం కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఈ వో తెలియజేసారు.దేవాలయం నుంచి అమ్మ వారి సామాగ్రిని ఘటం ముస్తాబుకు అందజేయనున్నా రన్నారు.మిగిలిన శాఖల అధికారుల నేతృత్వంలో అన్ని పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు సురిటి రామేశ్వర్,కామేశ్వర్‌లు పాల్గొన్నారు.


శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈవో మనోహర్‌రెడ్డి.

## సంగీత ఉత్పత్తి, పంపిణీ , కళాకారుల అనుసంధానితపై దృష్టి : సాయిరామకృష్ణ

చిక్కడపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:
సంగీత ఉత్పత్తి, పంపిణీ , కళాకారుల అనుసంధానితపై దృష్టిని కేంద్రీకరించాలనే లక్ష్యంతో నూతన ఆవిష్కరణలకు చుట్టడం జరిగిందని ప్రముఖ వ్యాపారవేత్త, లైటస్ స్టూడియోస్ ఎక్స్ ఆర్ ఇండియా నిర్వాహకులు ఎం.సాయిరామకృష్ణ వివరించారు. ఆవిష్కరణ ఆధారిత నమూనాకు తీసిపోని విధంగా వినోద విభాగం, లైటస్ స్టూడియోస్ ఎక్స్ ఆర్ ఇండియా ను అధికారికంగా ప్రారంభించినట్లు వివరించారు. శనివారం ఆయన వివరాలు వెల్లడించారు. మీడియా, వినోదం, క్రీడలు, టెలికాం మరియు ప్రకటనల రంగాలలో 25 సంవత్సరాలకు పైగా నాయకత్వ అనుభవంతో వ్యూహాత్మక వ్యాపార అభివృద్ధి నైపుణ్యం, కంటెంట్ పర్యావరణ వ్యవస్థలపై లోతైన అవగాహన పలు ప్రాంతాలలో కార్యకలాపాలను విస్తరించతగిన నిరూపితమైన సామర్థ్యాన్ని తీసుకువస్తారు. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న వినోద రంగంలో కీలక పాత్ర పోషించాలనే లైటస్ ఆశయాన్ని అతని నియామకం వెల్లడిస్తుంది. భారతదేశంలోని అత్యంత ఉత్సాహపూరిత సాంస్కృతిక కేంద్రాలలో భాగంగా నగరంలో ఓవర్‌దిటాప్ (ఓటిటి) కంటెంట్, డిజిటల్‌ఫస్ట్ వీడియో, ఇమ్మర్సివ్ ఎక్స్ ఆర్ ఫార్మాట్‌లు ఇప్పుడు సంగీతం వంటి ప్రణాళికలతో, సమగ్రమైన వినోద వ్యవస్థను అభివృద్ధి చేయబోతున్నట్లు వివరించారు. లైటస్ మ్యూజిక్‌తో, సృజనాత్మకత, సాంకేతికత మరియు సాంస్కృతిక ఔచిత్యాన్ని మిళితం చేసే తదుపరి తరం ఆడియో పర్యావరణ వ్యవస్థకు మేము పునాది వేస్తున్నామన్నారు.

## ఫిర్యాదు చేసిన మూడుగంటల్లోనే..పార్కును కాపాడిన హైడ్రా

-హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు

హైదరాబాద్, జూన్ 28,ప్రభాతవార్త:
ప్రభుత్వ స్థలాలు, చెరువులు, నాళాలు, బఫర్ జోన్‌లోని స్థలాలు కబ్జాల బారి నుంచి కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రా చర్యలతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే నగర వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా హైడ్రా స్పందించిన తీరుకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదు చేసిన 3 గంటల్లోనే హైడ్రా పరిష్కారం చూపించింది. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీలోని జీడిమెట్ల గ్రామం సర్వే నెంబర్ 218, 214లో ఉన్న రుక్మిణి ఎస్టేట్స్ కు చెందిన పార్కును కాపాడింది.1200 గజాల పార్కు ఉంటే తప్పుడు పత్రాలతో సగానికి పైగా కబ్జా చేసారు. ఈ కబ్జాలు తొలగించాలని కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేశారు. అటునుంచి నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని కలసి ఇదే విషయాన్ని ఫిర్యాదు చేశారు. వెంటనే జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కి ఫోన్ చేసి ఆక్రమణలు తొలగించాలని హైడ్రా కమిషనర్ సూచించారు. మధ్యాహ్నం ఫిర్యాదు అందగా సాయంత్రానికే మున్సిపల్ సిబ్బందితో కలసి హైడ్రా రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించింది.ఆ వెంటనే పార్కు ప్రహరీ నిర్మించింది. 3 గంటల్లోనే సమస్య పరిష్కారం అవ్వడంతో వారి ఆనందానికి అవధులు లేవు... శనివారం ఉదయం వేకువ జామునే పార్కులోకి వచ్చిన నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు. పార్కు ప్రొటెక్టెడ్ బై హైడ్రా బోర్డును చూసి మురిసిపోయారు. ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. హైడ్రా చర్యలను అభినందించారు. హైడ్రాను ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇండియాటుడే సర్వేలో అంబేద్కర్ లా కళాశాలకు ఐదవ స్థానం

**చిక్కడపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:** డా బి ఆర్ అంబేద్కర్ లా కళాశాలకు న్యాక్ గుర్తింపు వచ్చిన ఏకైక కళాశాల కావడం గర్వంగా ఉందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి పూర్వ చైర్మన్, డాక్టర్ అంబేద్కర్ విద్యాసంస్థల సీఈవో డాక్టర్ లింబాద్రి, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గడ్డం సరోజా వివేక్ అన్నారు. న్యాక్ బి ప్లస్‌ప్లస్ గ్రేడ్ సాధించడం గర్వంగా ఉందన్నారు. బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లా కళాశాల ఆవరణలో దేశ వ్యాప్తంగా ప్రముఖ ఆంగ్లవారపత్రిక ఇండియాటుడే నిర్వహించిన సర్వేలో అంబేద్కర్ లా కళాశాలకు మొదటి పది స్థానాలలో ఐదవ స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ లా కళాశాల న్యాక్‌కు వెళ్ళడం, అందులో బిప్లస్‌ప్లస్ రావడం కళాశాలకు మరింత తోడ్పాటును అందించినట్లయిందన్నారు. భవిష్యత్తు ఇటువంటి ఉత్తమ పురస్కారాలు, ప్రోత్సాహకాలు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన, ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు. కాకా గడ్డం వెంకటస్వామి గారు స్థాపించిన విద్యసంస్థలో ఉన్నతమైన విద్యను అందిస్తూ, విలువలతో కూడిన భోదన , బడుగు బలయిన వర్గాల కు అండగా ఉంటూ , విద్య తో పటు అన్ని రకాల ఫెసిలిటీస్ అందిస్తు ముందుకు వెళ్తున్న కళాశాలకు వితితిది గ్రేడ్ రావడం చాల సంతోషకమైన విషయం అన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి పూర్వ చైర్మన్, డాక్టర్ అంబేద్కర్ విద్యాసంస్థల సీఈవో డాక్టర్ లింబాద్రి తదితరులు

### ఓఎల్ఎక్స్ వేదికగా మోసం..నిందితుడు అరెస్ట్

**హైదరాబాద్, జూన్28,ప్రభాతవార్త:** ఓఎల్ఎక్స్ వేదికగా వస్తువులను అమ్మకానికి పెట్టి సైబర్ నేరాలకు పాల్పడుతున్న పేకేటి వీరాబాబును శనివారం సీసీఎస్ సైబర్‌క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. ఏపీకి చెందిన అతను నగరానికి వలసవచ్చి ఎస్ఆర్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ సోషల్‌మీడియాలో ప్రకటనలు చేస్తూ మోసాలకు తెరలేపాడు. ఓఎల్ఎక్స్‌లో కుట్టుమిషన్ రూ.2.30లక్షల ధరతో విక్రయానికి పెట్టాడు. నగరానికి చెందిన ఓ కస్టమర్ కొనుగోలుకు మొగ్గుచూపి ఆశ్రయించాడు. దీంతో ఆన్‌లైన్ నగదు మొత్తాన్ని ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేయాలని సూచించడంతో చెల్లించాడు. తర్వాత అతను ఫోన్ ఎత్తకపోవడంతో మోసపోయానని గ్రహించి సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా..దర్యాప్తు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

### రాంకీ సిబ్బంది నిర్లక్ష్యం..వృద్ధురాలు మృతి

**హైదరాబాద్, జూన్ 28,ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ, రాంకీ సంస్థ సిబ్బంది నిర్లక్ష్యంతో ఓ వృద్ధురాలు మృతి చెందింది. బాగ్ లింగంపల్లికి చెందిన రేఖ(60) అనే వృద్ధురాలు ఒంటరిగా ఉంటూ జీవనం సాగిస్తున్నది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉండగా 15 ఏండ్ల క్రితమే భర్త మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వచ్చిన రేఖ.. నారాయణగూడ గాంధీ కుటీర్ బస్తీ సమీపంలోని జీహెచ్ఎంసీ చెత్తకుండి పాయింట్ వద్ద కవర్లు కప్పుకుని నిద్రించింది. అయితే శని వారం తెల్లవారుజామున చెత్త క్లియర్ చేసేందుకు రాంకీ సంస్థకు చెందిన సిబ్బంది చెత్త టిప్పర్, జేసీబీతో అక్కడికి వచ్చారు.వృద్ధురాలు రేఖను గమనించకుండా చెత్తను తొలగించే క్రమంలో జేసీబీ ఆమె తలకు బలంగా తాకడంతో అక్కడిక్కడే మృతి చెందింది. ఈ విషయాన్ని రాంకీ సంస్థ సిబ్బంది పోలీసులకు చెప్పకుండా అక్కడి నుంచి పారిపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి వచ్చిన వైద్య సిబ్బంది రేఖను పరీక్షించగా అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. సమీపంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా రాంకీ సిబ్బంది.రేఖ మృతికి కారణమని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారించగా అసలు విషయం తెలిసింది.మృతురాలు రేఖ కుమార్తె సోని ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీవాణి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### వినాయకుడి విగ్రహానికి వెండి కిరీటం



చార్మినార్, జూన్ 28,ప్రభాతవార్త
పాతబస్తీ సుల్తాన్ షాహి శ్రీ జగదాం బదేవాలయంలోని శ్రీ వినాయకుని విగ్రహానికి కిలో వెండి కిరీటం, ఇతర ఆభరణాలు తొడిగించామని దేవాలయం కమిటీ చైర్మన్ రాకేష్ తివారి తెలిపారు.ఈ కార్యక్రమం లో కమిటీ ప్రతినిధులు శశాంక్ తివారీ.సుదర్శన్.వేను. గోపాల్, వరద రాజు, రామాచారి,కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు

**ఎస్ఆర్‌నగర్ ఏటీఎంలో దొంగనోట్ల కలకలం..!**

**హైదరాబాద్, జూన్28, ప్రభాతవార్త:** ఓ ప్రముఖ బ్యాంకు ఏటీఎంల్లో దొంగ నోట్లు ప్రత్యక్షమవడంతో బ్యాంకు అధికారులు ఉలిక్కిపడ్డారు. ఇద్దరు ఖాతదారులు శనివారం ఎస్ఆర్‌నగర్‌లోని ఓ ఏటీఎంలోకి వెళ్లి రూ.5వేలు డ్రా చేయడంతో అన్ని రూ.500నోట్లు దర్శనమిచ్చాయి. అయితే మరోసారి క్షుణ్ణంగా పరిశీలించడంతో నకిలీనోట్లు అని నిర్ధారణ చేసుకుని సదరు బ్యాంకు అధికారులకు చూపించాడు. దీంతో ఒక్కసారిగా అవాక్కై వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీఫుటేజ్‌లు పరిశీలించగా ఒక వ్యక్తి ఖాతదారుడిలా సదరు ఏటీఎంల్లో వెళ్లి దొంగనోట్లనే అప్‌లోడ్ చేసినట్లు స్పష్టంగా కనపడ్డాయి. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల ఆచూకీపై గాలింపు చర్యలు చేపట్టారు.


మాజీ ప్రధాని పివి నరసింహా రావు జయంతి సందర్భంగా పివి ఘాటు వద్ద నివాళులు అర్పిస్తున్న బ్రాహ్మణ సంఘం నేతలు మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య, రాహుల్ దేశ్పాండే

### 3,4వ తేదిలలో స్టైల్ పితారా ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ప్రారంభం..

అఫ్జల్‌గంజ్,జూన్ 28 ప్రభాతవార్త :
క్రియేటివ్ ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో “స్టైల్ ఫితారా,,పేరిట జూలై 3,4వ తేదిన రాంకోఠిలోని కచ్చి భవన్‌లో ఫ్యాషన్,లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి జి.కావ్యరెడ్డి,ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేత ప్రారంభిస్తారని నిర్వాహకులు రమా రాఠి,వైశాలి ఇనాని,మినాల్ సాడా,వినీత్ బల్దవాలు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంట్లో ఉంటూ వివిధ రకాల వస్తు,సామాగ్రి ప్రదర్శన,అమ్మకాలకు అవకాశం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఎగ్జిబిషన్‌ను రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈఎగ్జిబిషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని క్రియేటివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకల విద్యాలయానికి ఆర్ధిక సహాయం అంద చేస్తామన్నారు.

### పిజెఆర్ పేరును ఫ్లై ఓవర్‌కు పెట్టడం అభినందనీయం

కెపిహెచ్బి కాలనీ, జూన్ 28, ప్రభాతవార్త
హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తూనే పేదల నాయకునిగా పేరు తెచ్చుకున్న సీఎల్పీ మాజీ నేత పి జనార్ధన్ రెడ్డి పేరును కొండాపూర్ గచ్చిబౌలి ఫ్లైఓవర్‌కు నామకరణం చేయడం అభినందనీయమని కూకట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. పీజేఆర్ పేరున ఫ్లైఓవర్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూపేదల నాయకునిగా ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమస్యలపై గళం విప్పిన నేత పీజేఆర్ అని కొనియాడారు. రాజకీయ గురువు ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర నేతగా నేతగా పిజెఆర్ ఎదిగారని కొనియాడారు.ఆయన సేవలకు గుర్తింపుగా గచ్చిబౌలిలోని ఓ ఆర్ ఆర్ ఫ్లైఓవర్‌కు పీ.జె.ఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

### మహాన్యూస్ కార్యాలయంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

యూసుఫ్‌గూడ, జూన్ 28, ప్రభాతవార్త :
మహ న్యూస్ చానల్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడం ధ్యేయమైన చర్య అనీ తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇన్‌చార్జ్ శంకర్‌గౌడ్ ఖండించారు. ఫోన్‌చాటింగ్ వ్యవహారంపై సిట్ నివేదిక జరగుతున్న నేపథ్యంలో ఇలాంటి దాడులు చేయడం చాలా దారుణం అని అన్నారు. దాడి చేసిన ప్రతి ఒక్కరిపై 307 ప్రకారం హత్యాయత్నం కేసు నమోదు చేయాలని కోరారు. మీరు చేస్తున్న పనులకు ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టిన ఇలాంటి చర్యలకు పాల్పడడం చాలా అమానుషం అనీ రానున్న రోజుల్లో పూర్తిగా కనుమరుగు అయిపోతున్న మీ పార్టీని కాపాడుకోవడానికి మీరు వేస్తున్న ఎత్తుగడలన్ని ప్రజానికం గమనిస్తునే ఉందన్నారు. దాడికి పాల్పడిన వారిపై రాష్ట్ర ముఖ్యమంత్రి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

### “సర్కారు బడుల్లో నో అడ్మిషన్“కు స్పందన..

నిజాంపేట్, జూన్ 28, ప్రభాతవార్త
జూన్ 25 నాడు “సర్కారు బడుల్లో నో అడ్మిషన్” అనే సమాచారం “వార్త“ పత్రికలో వచ్చిన దానికి మేడ్చల్ జిల్లా డీఈవో విజయ కుమారి స్పందిస్తూ 8వ తరగతి వరకు ఎలాంటి కండిషన్ లేకుండా పాఠశాలల్లో చేర్చుకోవాలని విద్యా హక్కు చట్టం 2009 కూడా చెబుతుందని, జిల్లాలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు అందరూ మీ పాఠశాలకు అడ్మిషన్ల కొరకు వచ్చే విద్యార్థుల అందరిని చేర్చుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

## మహిళలను వేధించేవారి తాటతీస్తున్న షీ టీమ్స్

హైదరాబాద్,జూన్ 28 ప్రభాతవార్త
రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలపై వేధింపులకు పాల్పడిన 141 మంది ఆకతాయిలను షీ టీమ్స్ అటకట్టించారు. వీరిలో 42 మంది మైనర్లు ఉండటం గమనార్హం. జూన్ 1వ తేదీ నుంచి 15 తేదీ వరకు వాట్సాప్, డైరెక్ట్ కంప్లైంట్లు, సోషల్ మీడియాలో వచ్చిన 163 ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకున్నారు.మెట్రో రైళ్లు, స్టేషన్లు, బస్టాపులు, ఆఫీసులు, కాలేజీల వంటి హాట్ స్పాట్లలో వేధింపులు చోటుచేసుకున్నాయని పోలీస్ అధికారుల తెలిపారు. అరెస్ట్ అయిన వారందరికీ ఎల్బీనగర్‌లోని పోలీస్ కమిషనర్ క్యాంప్ ఆఫీస్‌లో శిక్షణ పొందిన కౌన్సిలర్లు, ప్రొఫెషనల్ సైకాలజిస్టుల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనర్లకు సీనియర్ సైకాలజిస్టుల ద్వారా ప్రత్యేకంగా కౌన్సిలింగ్ అందించారు. అదే సమయంలో మెట్రో రైళ్లు తదితర ప్రాంతాల్లో డేకాయ్ ఆపరేషన్ల ద్వారా ఆరుగురిని పట్టుకుని జరిమానాలు విధించారు. ఇక బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు స్వయం సహాయక సంఘాల సహకారంతో రాచకొండ పోలీసులు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రెండు బాల్య వివాహాలను అడ్డుకున్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు షీ టీమ్స్ సేవలను అభినందించారు. ఎటువంటి ఇబ్బంది ఎదురైనా మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీమ్స్‌ను సంప్రదించాలని కోరారు. అవసరమైతే రాచకొండ వాట్సాప్ కంట్రోల్ నంబర్ 8712662111 లేదా డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

## బైక్ దొంగల ముఠా అరెస్ట్



జీడిమెట్ల, జూన్ 28, ప్రభాతవార్త
జెల్సాలకు అలువాటుపడి బైకుల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు యువకులను సూరారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులు నిర్మల్‌కు చెందిన దుండి రాజు, అన్నారంకు సూర్యవంశి విజయ్, దేవేందర్ నగర్‌కు చెందిన సాయి, దుండిగల్‌కు చెందిన వీరులు సూరారం పోలీస్ స్టేషన్‌లో పరిధిలో 3, దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో 4, సనత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో 3, మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో 1 బైక్‌లను దొంగలించారు. వారి వద్ద 15 లక్షల విలువైన 11 మంది (రెండు చక్రాల వాహనదారులు) స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సూరారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి నిందితుల వివరాలు వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. సూరారంలో చెప్పులు కుట్టే షాపులో ఇద్దరు గతంలో ఒక కంపెనీలో పనిచేసి స్నేహితులుగా మారారు. మద్యం, విలాసాలకు అలవాటుపడి కలసి ఏదైనా దొంగతనం చేసి వాటి ద్వారా వచ్చిన నగదును పంచుకొని వాటితో వారి జలసాలకు వాడుకునేవారు. తమ బైకులు పోయాయన్న ఫిర్యాదు స్వీకరించి నేరం జరిగిన ప్రదేశం నుండి సేకరించిన సీసీ కెమెరాలు, ఇతర సాంకేతిక ఆధారములను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నిందితులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమావేశంలో సూరారం పోలీస్ స్టేషన్ సిఐ భరత్ కుమార్, దుండిగల్ సిఐ సతీష్, డిఐ సతీష్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన బిసి సంఘం అధ్యక్షులు గంగదార్

నిజాంపేట్, జూన్ 28, ప్రభాతవార్త
నిజాంపేట మున్సిపాలిటీ బి.సి సంఘం అధ్యక్షులు లింగాల గంగదార్, తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కుంచెపు రమాల అధ్వరంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని, తెలంగాణ బిసి పొలిటికల్ జె.ఏ.సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్‌లను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అదే విధంగా తీన్మార్ మల్లన్న బీసీల కోసం చేపడుతున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్ధతు ఉంటుందని వారు అన్నారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తన్న గంగదార్‌ని, వారి టిం సభ్యుల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జె.ఏ.సి సమన్వయకర్తలు వట్టె జానయ్య యాదవ్, బందారపు నర్సయ్య గౌడ్, ఎలబోయన ఓదేలు యాదవ్, బిసి సంఘం నాయకులు సింగారం రవీందర్, బయ్య వెంకటేశ్వర్లు యాదవ్, బోడ్డుపల్లి చంద్రశేఖర్, నిజాంపేట బిసి సంఘం నాయకులు తడకంటి సాయి రాజ్, ఇంద్రకం టి శ్రీనివాస్ గౌడ్, ఈ కుర్మయ్య, ఎంబరి రాజయ్య యా దవ్, కుంచాల పుల్లయ్య, గుండు దుర్గాప్రసాద్, జి కిషన్, గంజి బాలాజీ, గార్లె రాధిక పొన్నపల్లి సతీష్ పాల్గొన్నారు.

### కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్,జూన్ 28 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శనివారం 3వ వార్డు కారా ్గన మజీద్ వద్ద రూ.56 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు,6వ వార్డు బోయిన్‌పల్లి అంబేద్కర్ నగర్‌లో రూ.12 లక్షల వ్యయంతో డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం పనులను కం టోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లి కార్జున్‌తో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. కంటో న్మెంట్ అభివృద్ధికి కావాల్సినంత నిధులు విడుదల చేసేం దుకు సిఎం అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయ కులు రాజేశ్ యాదవ్, బిజెపి సీనియర్ నేత బి.ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా జగనాథ్ రథయాత్ర

**గన్‌ఫౌండ్రి,జూన్ 28ప్రభాతవార్త:** సుల్తాన్‌బజార్‌లో జగనాథ్ రథయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించా రు.సుల్తాన్ బజార్,ఇసామియాబజార్,కోఠి తదితర ప్రాంతాలల్లో జగన్నాథ రథయాత్ర పురవీధులలో కొనసా గింది.ఆలయం నుంచి బయలు దేరిన జగన్నాథ రథ యాత్రలో తెలంగాణ బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గోవింద్‌రాఠి, శైలేందర్ యాదవ్,మనోజ్‌జైస్వాల్‌లు పాల్గొ న్నారు.రథయాత్రలో వందలాది మంది భక్తులు అడు గుడుగునా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో తది తరులు పాల్గొన్నారు.

# తస్మాత్..జాగ్రత్త!

☛ మహిళలు,చిన్నపిల్లలపై పెరుగుతున్న వేధింపులు

☛ ఫేస్‌బుక్,వాట్సాప్ వాడకంలో అప్రమత్తత అవసరం

అపరిచితులను నమ్మొద్దు



హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త

మహిళలపై విద్యార్థినీలపై రోజురోజుకూ వేధింపులు పెరిగిపోతూన్నాయి. ఈమెయిల్,ఫేస్‌బుక్ , వాట్సాప్‌లతో మహిళలను బెదిరిస్తున్న కేసులు కామన్ అయ్యింది. ఇప్పటివరకు వేధింపులకు గురవుతున్న బాధితుల్లో ఎక్కువశాతం సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్,కాలేజీ విద్యార్థులే ఉన్నారు.అయితే మగవారితో ఉన్న చిన్న చిన్న పరిచయాలతోనే వేధింపులకు గురవుతున్నారని పోలీసుల దర్యాప్తులో తేలుతుంది.దేశంలో ప్రతిమూడు నిమిషాలకు ఒక నేరం జరుగుతూనే ఉంది.ముఖ్యంగా మహిళలు,చిన్నపిల్లలపై అఘాయిత్యాలు పెచ్చుమీరుతున్నాయి.మారిన సామాజిక పరిస్థితులు, స్థితిగతుల మూలంగా ఎక్కువగా అత్యాచారానికి గురయ్యే విధంగా పురిగొల్పుతున్నాయి.తండ్రి స్థాయిలో ప్రేమానురాగాలు పంచాల్సినవారే పైశాచికంగా లైంగిక దాడులకు పాల్పడమనేది ఊహించుకోలేని పరిస్థితి.ఇలాంటి వేధింపులు భరించలేక కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి.

**సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త..**

ఫేస్‌బుక్,వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాల ప్రభావ విస్తృతి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పెద్దలే కాదు పాఠశాల స్థాయి పిల్లలూ వీటిని వినియోగిస్తున్నారు.సమాచార మార్పిడిలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మాట వాస్తవమే అయినా..పరువు తీసే విషయంలో ఈమాధ్యమాలు ముందుంటున్నాయి.ముఖ్యంగా అమ్మాయిలు వీటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. భర్తతోనో,ప్రియుడితోనో సన్నిహితంగా ఉన్నప్పుడు పొరపాటున చిత్రాలు, వీడియోలు తీసుకుంటే భవిష్యత్తులో ఆదృశ్యాలే పరువు తీసే కాలనాగులై కాటేస్తుంటాయి. సంబంధాలు బాగున్నప్పుడు పర్వాలేకున్నా..ఒక వేళ చెడిపోతే ఆదృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమై పరువు బజారుకీడుస్తున్నాయి. మరోవైపు సామాజిక మాధ్యమాల్లో అందమైన అమ్మాయిలు కనబడితే చాలు నగ్నచిత్రాలు మార్ఫింగ్ చేసి బెదిరించే కేటుగాళ్ల ఈ మధ్యకాలంలో పెరిగిపోయారు.దీనికితోడు వాట్సప్‌లకు అసభ్య సందేశాలు పంపిస్తూ వేధింపులకు గురిచేసే కేటుగాళ్లకూ కొదవలేదు. ఈనేపథ్యంలో సామాజిక మాధ్యమాల వినియోగంలో అమ్మాయిలు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఏర్పడింది.

**కఠినచట్టాలు చేసినా ఆగని అకృత్యాలు..**

ఎన్ని చట్టాలు వచ్చినా బాలికలపై లైంగిక వేధింపులు మాత్రం రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. కఠిన శిక్షలు,నిర్భయ చట్టాలు,పోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేసినా నేరం చేయ డానికి నిందితులు వెనుకాడటం లేదు.ఎందుకంటే వాటి అమలు విషయంలోని లొసుగులే వారికి ధైర్యాన్నిస్తున్నాయనే వాదనలు బలంగా వినిపిస్తు న్నాయి. తప్పు చేసిన వారిలో చాలా తక్కువ శాతం మందికే శిక్షపడటంతో నిందితులు బరితెగిస్తు న్నారని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సమాజానికి బయపడి కొందరు,పరువు పోతుందని మరికొందరు బయటికి చెప్పుకోలేకపోతున్నారు. బాలికలపై లైంగిక దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే బాధితులకు న్యాయం జరుగుతుందని పలువురు నిపుణులు తెలుపుతున్నారు.

# మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌లు సిద్ధం

## -బాధ్యతలు అప్పగించిన హైడ్రా -జులై 1 నుంచి విధులు

హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:

వర్షాకాలం వరద ముప్పు నుంచి నగరాన్ని కాపాడేందుకు ఉద్దేశించిన మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్(ఎంఈటీ)లు సిద్ధమయ్యాయి. టెండర్ల ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత ఎంపిక చేసిన ఎంఈటీలకు సర్కిళ్లవారీ విధులను శనివారం హైడ్రా అప్పగించింది. మొత్తం 30 సర్కిళ్లలో 150 టీమ్‌లు జులై 1వ తేదీ నుంచి పని చేయనున్నాయి. విధి నిర్వహణలో ఎక్కడా ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ బృందాలకు సూచించారు. వర్షం ఎప్పుడు పడినా అప్రమత్తంగా ఉండి.. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. వర్షానికి ముందే రహదారుల్లో నీరు వెళ్లేందుకు ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. నాలాలను, కల్వర్టులను పరిశీలించి.. వరద నీటి ప్రవాహం సాఫీగా సాగేలా జాగ్రత్తపడాలన్నారు. ఎక్కడ నీరు నిలుస్తుందో ముందుగానే ఒక అంచనాకు వచ్చి.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. చెట్లు పడిపోతే వెంటనే వాటిని తొలగించాలని 150 ఎంఈటీ బృందాలకు హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు కూడా సహకరిస్తాయని.. సమన్వయంతో పని చేయాల్సినవసరం ఉందని చెప్పారు. వరద నివారణ చర్యలకు అవసరమైన పనిముట్లను అందజేస్తుందని.. అలాగే సిబ్బందికి హైడ్రా శిక్షణ కూడా ఇస్తుందని అన్నారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా ఆయా ప్రాంతాల హైడ్రా ఎస్ఎఫ్‌వోలకు తెలియజేయడమే కాకుండా.. ఆ సమాచారాన్ని హైడ్రా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ వర్షాకాలం నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పని చేసి.. మంచి గుర్తింపు పొందాలని హైడ్రా కమిషనర్ దిశానిర్దేశం చేశారు.

## అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పును విరమించుకోవాలి : తలసాని




కార్పొరేటర్లతో కలిసి జీహెచ్ఎంసి ముందు ధర్నా చేస్తున్న మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్,జూన్ 28,ప్రభాతవార్త:

అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ కార్పొరేట ర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు, నిరుద్యోగుల ఆకలి తీర్చాలనే మంచి ఉద్దేశంతో నాటి ముఖ్య మంత్రి కేసీఆర్ నాణ్యమైన భోజనం రూ.5 అందించే విధంగా అన్నపూర్ణ క్యాంటీన్లను ప్రారం భించినట్లు వివరించారు. హైదరాబాద్ నగర వ్యాప్తంగా 150 వరకు ఉన్న క్యాంటీన్ల సంఖ్యను పెంచక పోగా ఉన్న పేర్లను మార్చాలని ప్రయత్నించడం బాధాకరం అన్నారు. ఎంతో మంది ఆకలి తీర్చే అన్నపూర్ణ తల్లి పేరును క్యాంటీన్‌కు నామకరణం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పేరు పెట్టాలని చూస్తుందని, ఏం ఉద్ధరించారని ఆ పేరు పెడతారని ప్రశ్నించారు. 150 క్యాంటీన్లలో ఇప్పటి వరకు 20 మూతపడితే పట్టించుకో లేదని విమర్శించారు. మీరు కొత్త కార్యక్రమాలు చేపట్టి మీకు నచ్చిన పేరు పెట్టుకుంటే తమకు అభ్యంతరం లేదన్నారు. ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీలు అన్నారు. అనేక హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయకుండా పేర్లు మారుస్తామని అనడం ఎంత వరకు సమంజసం అన్నారు. రాజ శేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ ప్రభుత్వం కొనసాగించలేదా అని ప్రశ్నించారు. లక్షలాది మంది ఆకలి తీరుస్తున్న అన్నపూర్ణ క్యాంటీన్లకు మీ పార్టీ నాయకుల పేర్లు పెడతామంటే అంగీక రించేది లేదని స్పష్టం చేశారు.వెంటనే జీహెచ్ ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చర్చ జరపాలని, అన్ని పార్టీల సభ్యుల అభిప్రాయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఈ-సిగరెట్లు విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

హైదరాబాద్,జూన్28, ప్రభాతవార్త:



నిషేధిత ఈ-సిగరేట్లు విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్సు టీం శనివారం అరెస్ట్ చేసింది. వారి వద్ద నుంచి రూ.10లక్షల విలువైన నికోటిన్ మత్తుపదార్థాల పలు ఫ్లేవర్ల 190 ఈ సిగరేట్లు, మూడు ఐఫోన్లు, రెండు బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్సు అదనపు డీసీపీ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం అబిడ్స్ కట్టెలమండికి చెందిన మహ్మద్ సుల్తానాఖాన్ (38), షాలి బండకు చెందిన కబీర్ హుస్సేన్ (22), మోహిద్‌పాషా (23)లు కలిసి నిషేధిత ఈ సిగరేట్లను నగరంలో విక్రయిస్తున్నారు.విశ్వసనీయ సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులుని ఘూపెట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణనిమిత్తం అబిడ్స్‌పోలీసులకు అప్ప గించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## గుడిమల్కాపూర్ పోలీసులను ఆశ్రయించిన రిటైల్ వ్యాపారులు



పోలీస్ స్టేషన్ ముందు మాట్లాడుతున్న రిటైల్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు మండలి జైరాజ్

మెహదీపట్నం, జూన్ 28, ప్రభాతవార్త :

గుడిమల్కాపూర్ రిటైల్ వ్యాపారులు పోలీసులను ఆశ్రయించారు. తమకు న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. రిటైల్ వ్యాపారుల సమస్యలు గత కొన్ని సంవత్సరాలుగా మార్కెట్ అధికారులు పట్టించుకోకపోవడంతో శనివారం గుడిమల్కాపూర్ ఇన్ స్పెక్ట ర్ బైరి రాజుకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రిటైల్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు మండలి జైరాజ్ మాట్లాడుతూ... 2017 వ సంవత్సరం లో కోర్టు ఆదేశాల మేరకు రిటైల్ వ్యాపారుల మందరం నూతనంగా ఏర్పాటుచేసిన రిటైల్ మార్కెట్ లోకి వెళ్లడం జరిగిందన్నారు. హోల్ సేల్ మార్కెట్ లోకి రెండు కేజీల నుండి 10 కేజీల వరకు అమ్మవద్దని నిబంధనలో ఉన్న వాటిని హోల్ సేల్ వ్యాపారులు కూరగాయలను అమ్ముతుండడంతో తమకు వ్యాపారాలు జరగకపోవడంతో తమ కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందని వివరించారు. ఈ విషయంపై మార్కెట్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కమిషన్ ఏజెంట్లు, హమాలీలు కలిసి తమ పొట్టను కొడుతున్నారని, ఇది గత ఎనిమిది సంవత్సరాలుగా జరుగుతుందని వివరించారు. ఈ సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరారు. మా వ్యాపారుల సమస్య పరిష్కారం కాకుంటే ఈ నెల 30న మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందించిన వారిలో సాబీరుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, మదన్ సింగ్, గోవింద్, శ్రీకాంత్ లు ఉన్నారు.

## ఆక్రమణకు గురైన లిడ్‌క్యాప్ స్థలం స్వాధీనం

కంటోన్మెంట్,జూన్ 28 ప్రభాతవార్త:



ప్రభుత్వ భవనాలను, స్థలాలను కబ్జా చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించ చేది లేదని తెలంగాణ రాష్ట్ర లెదర్ పరిశ్రమల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్ హెచ్చరించారు. వెస్ట్ మారేడ్‌పల్లిలో ఉన్న 402 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న లీడ్ క్యాప్ సంస్థ భవనంలోని 66 చదరపు గజాల స్థలాన్ని ఎస్.ప్రభాకర్‌రెడ్డి,అరుణలు ఆక్రమించుకొని షెడ్డును ఏర్పాటు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న లీడ్‌క్యాప్ సంస్థ అధికారులు ఎంత చెప్పినా పట్టించుకోకపోవడంతో 2013 లో కోర్టును ఆశ్రయించారు. సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు 1వ ఛీఫ్ జెడ్జీ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నందుకు 81 వేల రూపాయలను ఫెనాల్టీ వేసి లీడ్‌క్యాప్ సంస్థకు అనుగుణంగా తీర్పు ఇచ్చింది. కోర్డు అదేశాల మేరకు శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన, సికింద్రాబాద్ ఆర్‌డిఓ సాయి, లీడ్ క్యాప్ సంస్థ ల్యాండ్ ప్రొటక్షన్ అధికారి బిక్షా నాయక్, మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ సోముల వెంకటేశ్‌ల ఆధ్వర్యంలో లీడ్ క్యాంప్‌లో ఉన్న అక్రమ షెడ్డును జెసిబి సహాయంతో కూల్చివేశారు.

## బోయిన్‌పల్లి మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలి : చైర్మన్ ఆనంద్ బాబు

**కంటోన్మెంట్,జూన్ 28 ప్రభాతవార్త:** దేశంలో అతి పెద్ద మారె ్కట్ యార్డుగా ప్రసిద్ధిగాంచిన బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు అభివృ ద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్,ఐఏఎస్ అధికారి సురేందర్ మోహన్‌కు మార్కెట్ యార్డు చైర్మన్ ఆనంద్ బాబు,వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్‌లు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన బోయిన్‌పల్లి మార్కెట్ యార్డును ఎసందర్శించి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ ప్రాంగణంలో రోడ్లు, డ్రైనేజీ లు, అస్తవ్యస్థంగా ఉన్నాయని, మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, కుల్లిన కూరగాయలతో ఏర్పాటు చేసిన పవర్‌ప్లాంట్ ఎసక్రమంగా పని చేయడం లేదని కమిటీ చైర్మన్ ఆయన దృష్టి్కి తెచ్చారు. వీలైనంత త్వరలో మార్కెట్ యార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేసి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సురేందర్ మోహన్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి : కోలన్ హన్మంత్ రెడ్డి

నిజాంపేట్, జూన్ 28, ప్రభాతవార్త

స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు కొరకు మౌలిక వసతుల కల్పనకు ఎల్లవేళలా కృషి చేస్తున్నామని కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని కౌసల్య కాలనీలోని చిల్డ్రన్స్ పార్క్ లో నీరు లేక ఇబ్బంది పడుతున్నామని గత నెల స్థానికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించి, తన పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఆయన సదరు అధికారులతో మాట్లాడి నూతన బోరెవెల్స్ మంజూరు చేయించి తన సొంత ఖర్చుతో పది వేల లీటర్ల వాటర్ ట్యాంక్ ను ఇప్పించడం జరిగింది. శనివారం నూతన బోరెవెల్స్ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఎన్.ఎం.సి అధ్యక్షులు కోలన్ రాజ శేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.

# ప'రేషన్' కార్డు..!

-మీసేవాకేంద్రాలతో అధికారుల కుమ్మక్కు

-దరఖాస్తు చేసున్నా వెరిఫికేషన్ పెండింగ్

-కేంద్రాల ద్వారా వెళ్తే 10 రోజుల్లో అప్రూవల్

-ఒక్కో దరఖాస్తుకు 3నుంచి 5వేలు వసూలు చేస్తున్నట్లు ఆరోణలు



హైదరాబాద్,జూన్ 28,ప్రభాతవార్త:

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఊపందుకుంది. అయితే, కొందరు దీన్ని అదునుగా తీసుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్డు కావాలంటే వేలకు వేలు డిమాండ్ చేస్తున్నారు. ఈదందా వెనుక మీ సేవా కేంద్రాల నిర్వాహకుల హస్తం ఉందని తెలుస్తుంది. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఈతరహా వసూళ్ల పర్వం కొనసాగుతోందని ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లభించాలంటే రేషన్ కార్డు కచ్చితంగా ఉండాల్సిందే. తెలంగాణలో దాదాపు దశాబ్దం తర్వాత కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ ప్రారంభించారు. దీంతో చాలా మంది కొత్త రేషన్ కార్డులకు అప్లై చేసుకుంటున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఫ్రీ గ్యాస్ సిలిండర్ వంటి పథకాలకు అర్హులు కావాలంటే రేషన్ కార్డు కచ్చితంగా ఉండాలి. దీంతో చాలా మంది రేషన్ కార్డుకు అప్లై చేసుకుంటున్నారు. అయితే దీన్ని అదునుగా తీసుకుని.. కొందరు కొత్త దందా మొదలు పెట్టారు. రేషన్ కార్డు కావాలా.. అయితే రూ.5 వేలు కొట్టు అంటూ పేద, మధ్యతరగతి వారిని డిమాండ్ చేస్తున్నారు.ముఖ్యంగా మీ సేవ కేంద్రాల నిర్వాహకులు, ఆపరేటర్లు ఈ దందా మొదలుపెట్టారని ఆరోపణలు వస్తున్నాయి. రేషన్ కార్డు త్వరగా రావాలంటే.. కనీసం రూ.3000 నుంచి 5,000 వరకు చెల్లించాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. డబ్బులిస్తే 10 నుంచి 15 రోజుల్లో విచారణ పూర్తి చేయించి మీ చేతిలో రేషన్ కార్డు పెడతామంటూ వసూళ్లకు పాల్పడుతున్నారు. దీన్ని గుడ్డిగా నమ్మిన జనాలు ఆమొత్తం చెల్లిస్తున్నారంటూ వార్తలు వినిస్తున్నాయి.

**రెండునెలల్లో 2.66లక్షల దరఖాస్తులు..**

హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలో గత రెండు నెలల కాలంలోనే.. మీసేవా కేంద్రాల ద్వారా సుమారు 2.66 లక్షల మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే ఇంత భారీ ఎత్తున రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ.. క్షేత్రస్థాయి విచారణ పూర్తయిన కార్డుల వివరాలు కేవలం 10 శాతం మాత్రమే ఉన్నాయంటున్నారు. అయితే డబ్బులు ఇచ్చిన వారి దరఖాస్తులనే త్వరగా విచారణ పూర్తి చేసి.. కార్డులు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు వినిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిపై దృష్టి సారించి.. ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చాలామంది పేదవారు డబ్బులు లేక.. అర్హత ఉండి కూడా రేషన్ కార్డు పొందలేకుండా ఉన్నారని పేర్కొంటున్నారు.

# మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం

-మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు




పంజగుట్ట,జూన్ 28 (ప్రభాతవార్త):

తాను పుస్తకాలు బాగా చదువుతానని, కానీ వాటిలో కొన్ని మాత్రమే మనసుకు హత్తుకుంటాయని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం నగరంలోని ఓ హోటల్‌లో బహుముఖ బనారస్ అనే పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఉత్తరప్రదేశ్ ట్రాఫిక్ అండ్ రోడ్ సేఫ్టీ డీజీ కిల్లాడ సత్యనారాయణ రాసిన బహుముఖ బనారస్ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని తెలిపారు. మన సంస్కృతి గురించి మాట్లాడే సందర్భంలో కాశీ గురించి మాట్లాడకుండా భారత సంస్కృతి గురించి మాట్లాడలేమన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్ళతో కూడుకున్న పోలీసు ఉద్యోగంలో ఉండి కూడా ఇంత గొప్ప పుస్తకాన్ని రాయడం అభినందనీయమని కొనియాడారు.మన సంస్కృతిలో స్త్రీలకు ఎంతో ప్రాధాన్యత ఉందని అందుకే దేశంలోని నదులన్నీ స్త్రీల పేర్ల మీదే ఉన్నాయని ఆయన సోదాహరణంగా వివరించారు.ఈ నేల గొప్పదనం తెలిపేవిధంగా నూతన విద్యావిధానం ఉండాలని, ఒక్కోనగరానికి ఒక్కో చరిత్ర ఉందన్నారు.చరిత్ర తలుసుకోవాల్సిన బాధ్యత భావిభారత పౌరులపై ఉందన్నారు. ఎందరో మహనీయులు భరతమాత గడ్డమీద ప్రజోపయోగకరమైన కార్యక్రమాలు చేశారని, అవన్నీ పుస్తకాల రూపంలో తీసుకురావాలని ఆయన అభిప్రాయపడ్డారు.భరతమాత బిడ్డలు గా ఆ మహనీయులు దేశానికి చేసిన సేవలు ముందుతరాల వారికి దిక్సూచిలుగా ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు.భారతదేశ సాంప్రదాయాలు, విలువలు, కట్టుబాట్లు మన దేశానికే గర్వకారణంగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రచయితతో పాటు సాహిత్య అకాడమీ కన్వీనర్ ఆచార్య సి.మృణాళిని,వోలేటి పార్వతీశం,ప్రొఫెసర్ వై.పార్థసారధి పాల్గొన్నారు.

# శ్రీఉజ్జయినీ మహాకాళీ బోనాల జాతర ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

బేగంపేట జూన్ 28,ప్రభాతవార్త



మహాకాళీ అమ్మ వారి ఆలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజా రామయ్యర్.

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాలు ,రంగం కార్యక్రమం సందర్భంగా చేపట్టే ఏర్పాట్లు ఘనంగా ఉండాలని,ఆలయానికి వచ్చిన ప్రతి భక్తులు,ప్రజలకు అమ్మ వారి దర్శనాన్ని వీలైనంత త్వరగా చేసుకునేలా ఏర్పాట్లు చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు.శనివారం సాయంత్రం మహాకాళీ అమ్మ వారి ఆలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న శైలజా రామయ్యర్ అధికారులకు పలు సూచనలు చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాల జాతరంటే లష్కర్ ప్రజల్లో కొత్త ఉత్సాహం వస్తుందన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని బోనాలు,రంగం,అంబారీ ఊరేగింపు ను దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన భద్రతతో పాటు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. జులై 13న బోనాలు,14న రంగం,అంబారీ ఊరేగింపు కార్యక్రమాలను శాంతియుత వాతావరణంలో భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్.వెంకట్రావ్,అదనపు సీపీ విక్రమ్ సింగ్ మాన్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి లతో కల్సి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాఖల వారీగా చేపట్లే ఏర్పాట్లలో సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.విఐపీలు తప్పక వచ్చే అవకాశం ఉన్నందున ప్రొటోకాల్‌ను తప్పకుండా పాటించాలన్నారు.నిర్దేశించిన ప్రాంతాల్లో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని,నిరంతరం విద్యుత్ సరఫరా,తాగునీటితో పాటు ఎప్పటి కప్పుడు పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని,వచ్చే భక్తులకు వైద్య సమస్యలు ఏర్పడితే మందులతో పాటు అంబులెన్స్‌ను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. దేవాలయాన్ని ముందుగానే ఫైర్‌సేఫ్టీ అధికారులు పర్యవేక్షించి ఎలాంటి సంఘటన జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.చెప్పుల స్టాండ్ విషయంలో నాలుగు చోట్ల రోడ్డుకు ఇరువైపులా స్టాండ్స్ ఏర్పాటు చేయాలని దానిపై భక్తులకు అవగాహన కల్పించాలన్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవాలయం లోపల,బయట ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు.దేవాలయం బయట ప్రాంతంలో నాలుగు ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగినట్లు వివరించాలని ఆమె సూచించారు.పాసుల విషయంలో అన్ని శాఖల అధికారులు ముందుగానే పోలీసు శాఖను సంప్రదించాలని ఆమె సూచించారు.అమ్మ వారి ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా విద్యుత్ వైర్లు ఉంటే ముందుగానే గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు.శివసత్తులు మధ్యాహ్నాం ఒంటి గంట నుంచి సాయంత్రం గం 4ల వరకు వచ్చే అవకాశాలు ఉన్నందున వారికి అమ్మ వారి దర్శనం సజావుగా జరిగేలా చూడాలన్నారు.తాత్కాలిక మరుగుదొడ్లుతో పాటు టాయ్‌లెట్స్ కూడా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.వాహనాల మళ్లింపు,పార్కింగ్ నిర్వహణపై నిర్దేశించిన ప్రాంతాల్లో ఫ్లెక్సీలు అందుబాటులో పెట్టాలన్నారు.స్థానిక మహంకాళీ పోలీసు స్టేసన్ పరిధిలో సీసీ కెమెరాల పరిరక్షణ కేంద్రం ఏర్పాటు చేసామని,దేవాలయం లోపల బయట ప్రాంతాల్లో భక్తులకు ఇబ్బందులు కలిగిఏ సమాచారం అందిచేవ విధంగా అధికారులను ఆదేశించామన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో డీసీపీ రష్మీ పెరుమాళ్,డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకట్,ఆర్ అండ్ బి ఈఈ,దేవాదాయ,పోలీసు ,హెచ్ఎండిఏ, జీహెచ్ఎంసీ,విద్యుత్,జలమండలి.ఫైర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేశాన్ని అభివృద్ధిలో నడిపిన వ్యక్తి పివి



**షాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** భారతదేశ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప వ్యక్తి మన తొలి తెలుగు ప్రధానమంత్రి స్వర్గీయ పీవీ నరసింహారావు అని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని షాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ గతిని మార్చి, అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. ఆయన అప్పుడు తీసుకున్న సంస్కరణల ద్వారానే నేడు దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. ఆయన చూపిన బాటలో యువత నడవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, సర్దార్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండాల అశోక్, కుమ్మరి చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాహుల్ గుప్తా, శ్రీనివాస, సత్యం యాదవ్ ,మహమ్మద్అహ్మద్ జానీ, గౌరీశ్వర్ ముదిరాజ్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, సదానందం, సందీప్, తదితరులు పాల్గొన్నారు.ఫోటో 03షాబాద్ లో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

### ఘనంగా పివి నరసింహారావు జయంతి వేడుకలు



**కడ్తాల్, జూన్28, ప్రభాతవార్త** : దేశ ప్రధానిగా దివంగత పీవీ నరసింహారావు అనేకఆర్థిక సంస్కరణలు, సాహసోపేత నిర్ణయాలతో, ప్రపంచంలోనే భారత్ బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాటగీత, జిల్లా ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించి, అయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్,నాయకులు యాదగిరిరెడ్డి, సత్యంయాదవ్, బిక్కునాయక్, శంకర్, యాదయ్యగౌడ్, రమేశ్ గౌడ్, షాబుద్దీన్, ప్రవీణ్, శ్రీశైలం, బానుకిరణ్,చందు, అశోక్, మోత్యా, ఫణీందర్ గౌడ్ఉన్నారు.

### షాబాద్ లో ఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



**షాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:**ఏఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను షాబాద్ మండల కేంద్రంలోని పి ఆర్ ఆర్ స్టేడియంలో ఆదివారం నుండి నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ ఎలుగంటి అభిరామ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. 8 రోజులపాటు కొనసాగే క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ. లక్ష రూపాయల నగదు, ద్వితీయ బహుమతి రూ. 50వేల నగదు తో పాటు మెమెంటో అందజేయనున్నామన్నారు. ఈసందర్భంగా క్రీడా ప్రతినిధులతో కలిసి స్టేడియాన్ని పరిశీలించారు. మాజీ ఎంపీటీసీ గుండాల అశోక్, సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, గౌరీశ్వర్ ముదిరాజ్, ప్రభాకర్ రెడ్డి, రాహుల్ గుప్తా, మహమ్మద్ జానీ, ఆంజనేయులు, సదానందం, సత్యం యాదవ్, సందీప్, రమేష్, పాల్గొన్నారు.

### రేషన్‌కార్డు కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**కోట్‌పల్లి, జూన్28, ప్రభాతవార్త;** రేషన్‌కార్డు కోసం లబ్దిదారులు దరఖాస్తులు చేసుకునేందుకు ఎలాంటి కటాఫ్ డేట్ అనేది లేదని ఇది నిరంతర పక్రియ అని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో మీడియాతో అయన ముచ్చటించారు. గ్రామాలల్లో ఉన్న లబ్దిదారులు రేషన్ కార్డులో దరఖాస్తులు చేసుకోవాలని అదేవిధంగా పిల్లల పేర్లు కోసం యాడింగ్, డెలిషన్, కోరకు కుడా దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిష్కరించి యాడింగ్ చేయడం జరుగుతుందన్నారు. లబ్దిదారులు ఆందోళన చెంది ఇబ్బందులకు గురి చేయొద్దని రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకోవాలంటే మీసేవా ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోని తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వాలన్నారు. మూడు నెలల రేషన్‌బియ్యంఈనెల 30తో ముగియనున్న గడువు, తెలంగాణ రాష్ట్రంలో మూడునెలల రేషన్ కార్డుదారులందరికి అలర్ట్ జారీ చేయడం జరిగిందని ఈనెల 30,తో మూడు నెలల రేషన్ బియ్యం ఇవ్వడం ముగియనుందన్నారు.రాష్ట్రంలో రేషన్‌కార్డు ఉన్నవారు ..మరో రెండు రోజుల పాటు అనగా సోమవారం నాడు జూన్ 30, దాటితే మళ్లీ సెప్టెంబరులో మాత్రమే రేషన్ తీసుకునే అవకాశం ఉందన్నారు. ఎవరైనా సన్నం బియ్యం తీసుకోకుంటే మీ గ్రామంలోని డీలర్లు వద్దకు వెళ్లి రేషన్ తీసుకోవాలని అయన సూచించారు. అంతేకాక రేషన్ కార్డుదారులుఎవరైనాసరే..వారుతీసుకున్నసన్నబియ్యాన్ని అమ్మితే..వారి రేషన్‌కార్డు రద్దు చేయడం జరుగుతుందని వారు పేర్కోన్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కొడంగల్ జూన్ 28ప్రభాతవార్త**

రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని రావులపల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకుంది.సంఘటనకు సంభందించి పోలీసుల కథనం మేరకు..మండల పరిధిలోని అప్పాయిపల్లి(ఎర్రన్‌పల్లి)కి చెందిన శేఖర్ అనే యువకుడు శనివారం ఉదయం బైక్‌పై వెళ్తన్న క్రమంలో రావులపల్లి గ్రామసమీపంలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొన్నాడు.ఈక్రమంలో తీవ్ర గాయాలు కావడంతో పాటు పరిస్దితి విషమంగా ఉండడంతో హైద్రాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు.కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.సంఘటనపై పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అన్యాక్రాంతమవుతున్న కాలువలు, కుంటలు

### యదేచ్ఛగా కబ్జా చేసుకున్న అడిగే నాథులే కరువు .. పర్యవేక్షణ లేని సంబంధిత అధికారులు ..



**పెద్దేముల్, జూన్28, ప్రభాతవార్త:** కాలువలు, కుంటలు అన్యాక్రాంతమవుతున్న అడిగే నాథులే కరువయ్యారు. యదేచ్ఛగా కాలువలను, కుంటను కబ్జా చేసుకున్నపట్టించుకునే వారే లేరని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటు పెద్దేముల్ మండలం మారెపల్లితాండా శివారు, అటు ధారూర్ మండలం అల్లాపూర్ శివారు మధ్య గలపోతుల వాడుకను అక్రమార్కులు కబ్జా చేసుకున్నారు. కోటపల్లి ప్రాజెక్టు కేనాల్ కాలువలతో పాటు వాడుకలను కబ్జా చేసుకొని మాయం చేస్తున్నారు. దీంతో వర్షాలకు వచ్చె నీరు వాడుకల గుండా, కాలువల గుండా వెళ్ళకుండా పంట పోలాలపై పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పోతుల వాడుక నాలుగుతూముల నుంచి వచ్చె నీరును ఒకే తూములో వచ్చె విధంగా వాటిని మూసి వేసి కబ్జా చేసుకున్నారు. ఇంత తతంగం జరుగుతున్న అటువైపు సంబందిత అధికారులు కన్నెత్తి చూడడంలేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటి వరకు కెనాల్ కాలువలను ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షించిన దాఖలాలు లేవని పలువురుఆరోపిస్తున్నారు. ఎవరికి వారు కాలువలను, కుంటలను కబ్జా చేసుకుంటే మునుముందుపరిస్థితి ఎందో ఆలోచించుకుంటేనే భయమేస్తోందని వాపోతున్నారు. మారెపల్లితాండా శివారులోని మల్లప్ప కుంటను అక్రమార్కులు కబ్జా చేసుకున్న చూసేవారే కరువయ్యారని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సామాన్యులు చిన్నపాటిపొరపాటు చేస్తే జులుం చూపించే అధికారులు, బడాబాబులు ఎకరాల భూములను కబ్జా చేసుకున్న ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శలుగుప్పిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి అక్రమణలకు గురైన కుంటలను, కాలువలను కబ్జా కొరల నుంచి విడిపించేందుకు చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

### ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్



**పెద్దేముల్, జూన్28, ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేసిన సరిత టీచర్ పదవి విరమణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్‌మాట్లాడుతూ విద్యార్థుల మేధాశక్తిని పెంచె ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని అన్నారు. అంకిత భావంతో పనిచేసిన సరిత టీచర్‌ను ఆదర్శంగా తీసుకొవాలనిఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సరిత టీచర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతోందని అన్నారు. కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎస్.నారాయన్‌రెడ్డి, ఏపీసీ చైర్మెన్ జ్యోతి, ఉపాధ్యాయులుఆనందం, అశోక్, ఆంజనేయులు, ఎల్.శ్రీనివాస్, సుధాకర్, మోహన్,శేఖర్ ,యు.నిర్మల, విజయలక్ష్మి, సంగీత, యాదయ్య, యం.నిర్మల, సురేఖ, అంజుం,నాజీయ, పీఈటి క్రిష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

### పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



**షాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు పి ఆర్ టి యు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. షాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు మిట్ట రవీందర్, రాచ ప్రభాకర్ రెడ్డి లను సన్మానించి,వారి సేవలను కొనియాడారు. ఎంపీడీవో అపర్ణ, ఎంఈఓలక్ష్మణ్ నాయక్, పిఆర్‌టియు సభ్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## మూగజీవిని బ్రతికించిన కలెక్టర్ పేషి



**నందిగామ జూన్ 28 ప్రభాతవార్త.:** కడుపునొప్పి వచ్చిన తలనొప్పి వచ్చిన మాటలు వచ్చే మనుషులు డాక్టర్ దగ్గరికి వెళ్తారు. మందుగోలీలు, సూదులు తీసుకొని మన ప్రాణాలను కాపాడుకుంటా్రు. కానీ అభము శుభము తెలియని నోరులేని మూగ జీవాలు ఎక్కడికి వెళ్తాయి, వాటి బాధ ఎవరికి చెబుతాయి. అనారోగ్యం పాలై లేచి నడవలేని స్థితిలో తనతో పాటు ఉండే సంరక్షకుడి (రైతు) మొఖం చూస్తూదీనవదనతోకన్నీరు కారుస్తాయి. వాటిబాధ చూసి రైతులు వారు తిన్న తినకపోయినా వాటిని బతికించుకోవాలనే ప్రయత్నం చేస్తారు. అదేజరిగింది. నందిగామ మండలం చేగూరు గ్రామంలో పశు వైద్య ఉపకేంద్రంలో గత కొన్ని రోజులుగా పశు వైద్యాధికారి రాకపోవడంతో పశు వైద్య ఉప కేంద్రానికి తాళం పడింది.గ్రామానికి చెందిన రైతు సరోత్తమ రెడ్డి ఆవు పుల్లసిల్లింది. డాక్టర్ లేకపోవడంతో చేసేదేంలేక పశు పోషక సిబ్బంది ఎలాగైనా ఆవును కాపాడుకోవాలని చివరి ప్రయత్నంలో కలెక్టర్ పేష్ కు ఫోన్ చేశారు. స్పందించిన నందిగామ పశువైద్యాధికారి వంశీకృష్ణారెడ్డి చేగూర్ కు హుటా హుటిన తమ సిబ్బందిని పంపించారు. పుల్ల సిల్లిన ఆవుకు గ్లూకోస్ ఎక్కించి,వైద్య చేసి మందులు అందించారు. ఒక్క ఫోన్ కాల్ తో కలెక్టర్ కార్యాలయ అధికారులు స్పందించడం పట్ల రైతులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

### మహిళకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత



**నందిగామ జూన్ 28 ప్రభాతవార్త:** నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామానికి చెందిన బండ లలిత అనే మహిళ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కు కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని నెలల క్రితం అనారోగ్యం బారినపడి ఆసుపత్రి పాలైన లలితకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళ బండ లలిత రేవంత్ రెడ్డి సర్కార్ కు, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, వెంకమ్మగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండాల వేణు, అప్పరెడ్డి గూడ మాజీ ఉపసర్పంచ్ సీతారాములు తదితరులు ఉన్నారు

# మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ

### నామినేషన్లు దాఖలు చేసిన 9 మంది

**ఘట్‌కేసర్, జూన్ 28, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీలకు నూతన కార్యవర్గాలను ఎంపిక చేసేందుకు నాయకులు మంతనాలు జరుపుతున్నారు. అన్ని సామాజిక వర్గాలకు పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించి కమిటీల ఎన్నికకు సమాలోచనలు చేస్తున్నారు. మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ సూచనతో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ నాయకుల అభిప్రాయాలు సేకరించి ధరఖాస్తును స్వీకరించారు. మున్సిపల్ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న నాయకులు తమ నామినేషన్లను అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్ష స్థానానికి 9 మంది నాయకులు పోటీలో ఉన్నారు.

ఆయా సామాజిక వర్గాలకు నుంచి నాయకులు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్‌తో పాటు బర్ల రాధాకృష్ణ, బొక్క ప్రభాకర్‌రెడ్డి, కోరుబోతు నాగరాజు, ఉల్లి అంజనేయులు, గాయరు విశ్వనాథం, కవాడి మాధవరెడ్డి, వివి.వెంకటనారాయణ, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్‌లు అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నారు. ఈనెల చివరిలోగా మున్సిపల్ అధ్యక్ష పదవులను ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశించడంతో పదవిని ఆశిస్తున్న నాయకులతో చర్చలు జరిపేందుకు నియోజకవర్గ నేతలు సిద్ధం అవుతున్నారు. ఏకాభిప్రాయంతో అధ్యక్ష స్థానానికి నూతన నాయకుడిని ఎంపిక చేసేందుకు ప్రయత్నాలు చేయాలని భావిస్తున్నారు. ఇప్పటి వరకు బీసీ సామాజిక వర్గానికి చెందిన ముత్యాలుయాదవ్ అధ్యక్షులుగా పనిచేయగా తిరిగి ఈయన పోటీలో ఉండటంతో పాటు బీసీ సామాజిక వర్గం నుంచి ఐదుగురు, రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు, మైనారిటీల నుంచి ఒకరు పదవిని ఆశిస్తున్నారు.

ఇప్పటి వరకు ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన నాయకులు అధ్యక్షులుగా పని చేసినందున ఈసారి విలీన గ్రామమైన ఎదులాబాద్, అవుషాపూర్ నాయకులకు అవకాశం ఇవ్వాలని కొందరు అంటున్నారు. బీసీ వర్గాల చెందిన నాయకులు అధ్యక్షులుగా పని చేసినందుకు ఈదఫా రెడ్డి సామాజిక వర్గ నాయకులకు అధ్యక్షులుగా పనిచేసే చాన్స్ ఇవ్వాలని వారు కోరుతున్నారు.సీనియారిటీ, సామాజిక వర్గాలు, గ్రామాల ప్రాధాన్యతలను పరిశీలించి నూతనఅధ్యక్షున్నిఎంపిక చేసేందుకు నాయకులుమంతనాలు సాగిస్తున్నారు.

## పార్టీ బలోపేతానికి అందరూ ముందుకు రావాలి:పిసిసి ఉపాధ్యక్షులు

**దోమ.జూన్ 28 ప్రభాతవార్త.**కాంగ్రెస్‌పార్టీ కోసం పనిచేసె కార్యకర్తలకు సముచిత న్యాయం జరుగుతుందనిప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులు ఎంజిఆర్ వినోద్‌కుమార్‌రెడ్డి అన్నారు.శనివారం నాడు దోమ మండల కేంద్రములోని వ్యవసాయ భవనంలో మండల కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపటుతున్న అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికి తెలుప వలసిన బాద్యత పార్టీ కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు.రైతులకు రైతుభరోసా నిదులు తొమ్మిదిరోజుల్లో తొమ్మిదివేల కోట్ల రూపాయలు రైతు బ్యాంకుఖాతాల్లోజమచేయడంతోరైతులుఆనందంతో ఉన్నారని అన్నారు. మహిళలు అన్నిరంగాల్లోఅబివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం మహిళలకుపెద్ద పీటవేస్తుందని,ఉచిత బస్సుప్రయాణం,200 వందల యూనిట్‌ల వరకు ఉచిత విద్యుత్,వంటగ్యాస్ పథకాలుఎంతో ఆదరణ పొందుతున్నాయని తెలిపారు.పర్గి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు.ఇండ్లు మంజూరు అయిన వారు వెంటనే ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు.ప్రతి గ్రామములో ఇందిరమ్మ కమిటి ద్వారా అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కార్యకర్తలు అందరు సహకరించాలని కోరారు.వచ్చె స్థానికసంస్థల్లో ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు.గ్రామాల్లో పార్టీ అధ్యక్షులుగా పని చేసెందుకు కార్యకర్తల నుండి దరఖాస్తులు స్వీకరించడము జరుగుతందని



తెలిపారు.వివిధగ్రామాలకు మంజూరు అయిన పత్రాలను అబ్దిదారులకు అందజేశారు పార్టీఅబ్జర్వర్ రాంశెట్టి నరేందర్,దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ యాదవరెడ్డి,పార్టీ మాజి అధ్యక్షులు రాములునాయక్,మాజి సర్పంచులు నరేందర్‌రెడ్డి,నరాజునాయక్,కాంగ్రెస్ యువజననాయకులు మాలి శివకుమార్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అదికార ప్రతినిది రమేశ్‌గౌడ్,సినియర్ నాయకులు అయినాపూర్ జాఫర్,రాఘవేందర్‌రెడ్డి,అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలు

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో వేగం పెంచాలి

### -యంపిడిఓ రతన్‌సింగ్



**పెద్దేముల్, జూన్ 28, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచె విధంగా లబ్దిదారులు చొరవ తీసుకోవాలని యంపిడిఓ రతన్‌సింగ్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో ఇంటింటికి తిరుగుతు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు హౌసింగ్ ఏఈ యంఏ రహీమ్‌తో కలిసి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మంబాపూర్ గ్రామంలో 328 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినట్లు చెప్పారు. అందులో 42 ఇండ్లకు మార్కౌట్ ఇవ్వగా 18 ఇండ్లు బెసిమిట్ వరకు కట్టుకున్నారని,5 ఇండ్లకు బెసిమిట్ బిల్లులు చెల్లించామని అన్నారు. కొందరి లబ్దిదారులకు ఐఎఫ్ఎస్‌సికోడ్ వల్ల బిల్లుల చెల్లింపులో కొంత జాప్యం జరిగిందని, మునుముందు అటువంటివేమి ఉండబోవని అన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక రవాణకుఅనుమతులు కూడా ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులను చేపట్టాలని అన్నారు. సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ నర్సిములు,పంచాయతీ కార్యదర్శి సంజీవ్ కుమార్, ఇందిరమ్మ కమిటి మెంబర్ మైపూస్,ఫీల్డ్ అసిస్టెంట్ సి.ఆనందం తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: ఎస్ఐ



**నందిగామ,జూన్28 ప్రభాతవార్త** : రక్షణ బాటలో మేముంటాము.. బంగారు బాటలో మీరు ఉండాలని నందిగామ ఎస్ఐ దేవరాజ్ అన్నారు. అంతర్జాతీయ మారక దవ్యాల వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని ఆయన నందిగామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన నియంత్రణపై అవగాహన కల్పిస్తూ చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, నిషేధిత గుట్కా, గంజాయి, మద్యం బారిన పడొద్దని సూచించారు.చిత్రలేఖనంపోటీలోగెలుపొందినవిద్యార్థులకు బహువతులను అందజేశారు. హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**షాబాద్,జూన్28,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. షాబాద్ మండలం మాచన్ పల్లి గ్రామంలో శనివారం పాఠశాలలో చేరిన విద్యార్థులతో అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థుల కనుగుణంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. అక్షరాభ్యాసం కార్యక్రమం సందర్భంగా గ్రామ పెద్దలు పట్లోళ్ల రాంరెడ్డి విద్యార్థులకు రాత పుస్తకాలు, స్టేషనరీ, రాజేందర్ పాఠశాలకు ఒక ఫ్యాన్, మల్లేష్ స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత, ఉపాధ్యాయులు రవి, రామి నాయుడు, మనీలా, గ్రామస్తులు రామ్ రెడ్డి, ఏపీసి చైర్మన్ సుమతమ్మ, చెన్నయ్య, రామస్వామి, పాండ్ గౌడ్, నర్సింలు, శివ, త పాల్గొన్నారు

### హిందూ దేవాలయాలపై నిర్లక్ష్యం: కెఆర్ఆర్

**ఘట్‌కేసర్, జూన్28, ప్రభాతవార్త:**ఘట్‌కేసర్ మున్సిపల్ గట్టుమైసమ్మగుట్ట దేవస్థానంలో ఇటీవలహుండీలడబ్బులను అపహరించుకుపోయిన దొంగలను పట్టుకోవాలని బిజెపి నాయకులు కట్ట రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ అమ్మవారి హుండీలను దొంగలు ధ్వంసం చేసి భక్తులు సమర్పించిన కానుకలను ఎత్తుకెళ్లి నెలరోజులు గడిచి పోయినా నిందితులను పట్టుకోవడంలో అధికారులు, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో కూడా గట్టుమైసమ్మ అమ్మవారి హుండీల డబ్బులు చోరీ చేశారని ఆలయంలో సీసీ టివి కెమెరాలు కూడా ఉన్నాయని దొంగలను పట్టుకున్న సందర్భాలు లేవని ఆయన పేర్కొన్నారు. గట్టుమైసమ్మ దేవాలయంలో అమ్మవార్ల విగ్రహాలను ధ్వంసం చేసి కొన్ని సంవత్సరాలు అవుతున్నా దుండగలను పట్టుకోలేదని ఆరోపించారు. హిందూ దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం,హుండీలచోరీలుజరుగుతున్నాపోలీసు యంత్రాంగం నిందితులను పట్టుకోవడంలో విఫలమవుతున్నారని రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు.



### కమిషనర్ రాజేశ్‌కు జెఎసి సన్మానం

**ఘట్‌కేసర్, జూన్ 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పంజాల రాజేశ్‌ను శనివారం జేఏసీ నాయకులు సన్మానించారు. కమిషనర్ చాంబర్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈసందర్భంగా రైల్వే వంతెన నిర్మాణ పనులు, రోడ్డు వెడల్పు, బాధితులకు నష్ట పరిహారం తదితర సమస్యలపై వారు కమిషనర్‌తో చర్చించారు. జేఏసీ అధ్యక్షులు మారం లక్ష్మారెడ్డి, సభ్యులు బచ్చు నగేశ్‌కుమార్‌గుప్త, మొల్గురం జంగయ్య, ఎండి.సిరాజ్‌లు పాల్గొన్నారు.

### ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థిని

**కొడంగల్ రూరల్, జూన్ 28 (ప్రభాతవార్త):** జాతీయ సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలో స్థానిక నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థిని హారిక సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ నరేశ్‌రాజ్ తెలిపారు. మార్చి నెలలో జాతీయ సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థిని హారిక రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకును సాధించింది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫౌండేషన్ డైరెక్టర్ రాంచందర్‌రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఎన్‌రెడ్డి విద్యార్థిని హారికను ప్రావీణ్య పురస్కార్ అవార్డుతో సత్కరించారు. అదే విధంగా ప్రిన్సిపాల్ నరేశ్‌రాజ్‌ను విశేష